REGD. NO. 40A విడిపతి 0-2-0 23-3-56 శుక్రవారం

ఆంధ్రపత్రిక

సంపుటి 28 ‡ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 12

ముఖ్యమంత్రి డాక్టర్ గోపాలరెడ్డిగారు ★ ★ ★

రాష్ట్ర రాజకీయాలనుండి విరమిస్తానసలేదు

విశాలాంధ్ర ప్రథమ ముఖ్య మంత్రిత్వానికి గోపాలరెడ్డిగారికే ఎక్కువ అవకాశాలు

★ ★ ★

15 తేది రాత్రి నెల్లూరు గోటర్క్లబ్బు విందు సందర్భంలో, ముఖ్యమంత్రి డాక్టర్ గోపాలరెడ్డిగారు గావించిన ఉపన్యాసంలో, వారి రాజకీయభావిపై వెలిబుచ్చిన అభిప్రాయాల భాగం దినపత్రికలలో తప్పుగా ప్రకటించబడింది.

17 తేది 'ఆంధ్రపథ'లో యిలావుంది—

"రాష్ట్ర పార్లమెంటరీ రాజకీయాలనుంచి విరమించడానికి తాముసంకల్పించుకొన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్నరాత్రి యిక్కడ సూచించారు"

18–3–56 తేది 'ఆంధ్రపత్రిక'లో ఆదే భాగం యీ విధంగావున్నది—

"రాష్ట్రరాజకీయాలు పక్షపాతమైనవి. వీటితో నాకు విసుగొస్తున్నది. సాధ్యమైనంత త్వరలో బయటపడదామనుకుంటున్నాను. ముఖ్యమంత్రి పదవి హంసతూలికా తల్పంగాదు. చాల పెద్ద బాధ్యతలతో కూడినది. కనుక సుఖం కోరువారెవ్వరూ దీనిని ఆశించవద్దు"

ఇవి రెండు సరిగాదు. గోపాలరెడ్డిగారు అవిధంగా చెప్పలేదు. యిందులో ఒకటిలేకపోతే అసలు ఆ సమాచారానికి రాలేదు. గోపాలరెడ్డిగారి ఉపన్యాసం వినలేదు. స్వయంగా వినకుండానే తప్పురిపోర్టు పంపుతారు!

గోటర్క్లబ్ ఛేర్మన్, గోపాలరెడ్డిగారు విశాలాంధ్రప్రథమ ముఖ్యమంత్రికాగలరనిచెప్పగా, దానిమీద యీ పరిస్థితివచ్చింది. రాజకీయాలలో ఏదీ యిదేనిశ్చయమని నిశ్చయంగా చెప్పడానికిలేదంటూ శ్రీ గోపాలరెడ్డిగారు గతంలో తన స్వంతే అనుభవాన్ని వివరించారు. రాజకీయాలలో మున్ముందు ఏమి జరగేది చెప్పలేమన్నారు. 1937లో మద్రాసుకు చేరేవరకు తాను మంత్రినౌతానని తనకు తెలియదనే తెలియుదని, 1952లో తాను పీసీ



ఇటీవల మనదేశాన్ని దర్శించిన ఇరాక్ షహన్‌షా మహమద్ రేజాషా పహల్వి, ఆయనసతి సురయాలకు ఢిల్లీవిమానాశ్రయంలో మననాయకులు స్వాగతమిచ్చారు. డాక్టర్ రాజేంద్రబాబు, డాక్టర్ రాధాకృష్ణన్, రాజదంపతులు, ప్రధాని నెహ్రూ యీ చిత్రంలోవున్నారు. పండిజీ ఎంత సరదాగావున్నారో చూడండి!

నెల్లూరు ఉపన్యాసం: దినపత్రికలలో తప్పు రిపోర్టు : వివరణ

పోటీచేయడానికికూడా వ్యవధి వుండదని, మిత్రులతో, బంధువులతో కలసి మెలసి వుండుటకు సమయం చిక్కదని వారుచెలిబుచ్చారు. ఆందువల్లనే ఆది (ముఖ్యమంత్రిత్వం) అకస్మాత్తుగా లేదన్నారు.

తాను గత ఎన్నికలలో (1955) నే రాష్ట్ర

—కొనవ 7 పేజీలో

ఎన్నోరకాల సిల్కులు : రకరకాల వోయిల్సు
కొత్తరకాల మిల్లుగుడ్డలు—ఏరి—ఏరి తెచ్చాము
దయచేసికొండి
రాయపరపు జగన్నాధం
గ్రీన్ పేలెస్
ట్రంకురోడ్డు — నెల్లూరు

'కమ్యూనిస్టుపార్టీతో నా అభిప్రాయభేదాలు'

ఎన్నికలనిధినుండి 15వేలు గుటకాయస్వాహా!

జిల్లాకమిటీ జమాఖర్చులకాగితాన్ని సుందరయ్యగారు చింపివేశారట!

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీలో ప్రముఖుడుగావుండిన గంగా రమణయ్య, జిల్లానాయకుల నిరంకుశ, తప్పుడుపోకడలకు, పార్టీ ప్రజా వ్యతిరేక విధానానికి నిరసనగా రాజీనామాయిచ్చినవిషయం పాఠకులకు తెలుసు. అభిప్రాయ భేదాలతో రాజీనామాయిచ్చి, పార్టీలోని లోపాలను బయటపెట్టిన రమణయ్యపై పార్టీ కొన్ని ఆరోపణలు గావించింది. పార్టీనాయకుల ధోరణి తప్పో, తనపైఖరి సరిగాదో ప్రజలు తెలుసుకొనే అవకాశం కలుగజేయుటకు, రమణయ్య, కొన్ని వివరాలను మీముందు వుంచుతున్నాడు. ఈవారం పార్టీ జమ-ఖర్చులకు సంబంధించిన అంశాన్ని మాత్రం యిస్తున్నాము. —సం. జ. రై.

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుకమిటీవారు యీ మధ్య "విశాలాంధ్ర" పత్రికలోనూ, కరపత్రం ద్వారా ఒక ప్రకటనచేస్తూ "గంగా రమణయ్య ద్రోహియని, సోమరిలని కమ్యూనిస్టుపార్టీలోకి లేదనుట వాస్తవంకాదని, పార్టీజమాఖర్చులు అక్రమముగా లేవనుటకత్వులతో పంతకలుపుట మాత్రమేనని, రమణయ్య జిల్లాపార్టీ మహాసభ ముందుప్రవేశపెట్టిన రిపోర్టుగాని, ఆయనచెప్పే విషయాలుగాని, అవాస్తవికాలని, అంతేకాకుండ పార్టీకి యిష్టంలేకపోయినా 1952 సం. ఎన్నికల్లో జె. సి. కొండయ్యకుపోటీగా తానునిలబడుతానన్నాడని, రాపూరు నియోజకవర్గములో వద్దన్నా పోటీచేశాడని, 1955 సం. ఎన్నికల్లో బంధువులకొత్తిడికి లొంగిపోయి జె. సి. కొండయ్యను బలపర్చాలన్నాడని, మొదటనుంచికూడా నిర్మాణవ్యతిరేకముగా వ్యవహరిస్తున్నాడని, ఆత్మకూరుతాలూకాలో పనిచేయాలని నిర్ణయిస్తే నిరాకరించాడని, రాపూరుతాలూకాలో కూడా పైకావర్కు తప్ప విషయం పట్టించుకోలేదని, లోగడకూడా ఒకసారి రాజీనామాయిచ్చాడని, నేడుపార్టీనుండి వైటకుపోయి పార్టీసభ్యులచేత రాజీనామా యిప్పిస్తున్నాడని, రైతు సంఘ సభ్యత్వం చేర్పించవద్దంటున్నాడని, కావున గంగా రమణయ్య యిట్టి విద్రోహచర్యలను యెదుర్కోవాలంటూ పార్టీసభ్యులకు ప్రజలకు కార్యక్రమంయిచ్చారు.

యిష్టంలేక పైవాలగాము. జరిగినదేదో జరిగిపోయింది. ఎవరికినచ్చినమార్గంలో వారల్లితే పోతుంది ఎందుకొచ్చినగోల యిదియంతా అను అభిప్రాయంతో వున్నా, జిల్లాకమిటీవారి ప్రకటనచూచినతరువాత కమ్యూనిస్టుపార్టీలో, దానినాయకులతో వాకొచ్చిన భేదాభిప్రాయాలేమిటో, కమ్యూనిస్టుపార్టీకి నేనెందుకు రాజీ

గంగా రమణయ్య

నామా యివ్వవలసివచ్చిందో కొంత వివరముగా చర్చించడము అవసరమనుకొంటున్నాను.

"నాయకులు పార్టీడబ్బు కాజేస్తున్నారని కక్షలుచేయు ప్రచారానికి రమణయ్య వంతకలుపుతున్నాడు" అంటున్నారు. కక్షవులతో జోక్యం కున్నానన్నందుకు విచారంలేదు. కాని, ఆదర్శాలు వల్లించే జిల్లా పార్టీనాయకులే, పనిచేయు చందాలను అక్రమముగా లెక్కలుయివ్వక, ఖర్చుపెట్టిన కాగితాలను, లెక్కలు వ్రాసిన అనాగా జమాఖర్చులు తయారుచేస్తూ, సొంత అవసరాలకుకూడా పార్టీడబ్బునే వుంటుంటాలకు వాడుకొంటుంటే, యిల్లాంటి నీతిమాలిన విషయాల్లోని, లోటుపాటులు ఏకరువు పెట్టదలుచుకోలేదు. అనువదే నాకు బాధగావున్నది.

యీ పెనుగులాటలోనే వివరాల్లోకి వెళ్లకుండా "పార్టీజమాఖర్చుల్లో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. పార్టీనాయకులు వాటిని సవరించి పార్టీ కార్యకర్తులు, ప్రజలకు ఆదర్శముగావుండ ప్రయత్నించాలి" అనిమాత్రమే నేను పార్టీమహాసభలోను, పార్టీ కార్యకర్తులకు యిచ్చిన కరపత్రములోనూ చెప్పాను.

అంతవరకైనా చెప్పినా అంటే, పార్టీ జమాఖర్చుల్లో జరుగుచున్న గడబిడలు, 1950 సం. అనుమానము ప్రారంభమై, రెండవ స్థిరపడి, యిల్లాంటి విషయాలు చర్చకు లేవదీద్దామనగా అనుసంశయముతో 2, 3, సం. రాలు మదనపడి, పార్టీకి ధనం రావడానికి, బలమవడానికి కారకులైన పార్టీ కార్యకర్తలు, ముఖ్యముగా పార్టీ జీతనముపై పనిచేయు అస్సాబెజర్లు, పనిచేస్తున్న అవస్థలు చూడలేక, అట్టివారి విషయం ఆలోచించకపోగా, తాముచెప్పినట్లు చేయలేదనో, తమ తప్పులుపోని పలవిరుస్తున్నారనో, ఆశేకమందిని యిండ్లకు పంపడం, కేరే వృత్తి చూచుకొమ్మని చెప్పడం. మరి కొంతమందిని భయాస్వాములు తమ నేర్యాలుడ్లను చూచినట్లుగా చూడడం, పార్టీ పనిపైన వెల్లూరుకువచ్చి, ఆఫీసులోనే ఆనేకమంది పార్టీ కార్యకర్తలు పస్తులు పడుకొంటున్నా, కనీసము వారిని పలుకరించకుండా, జిల్లానాయకులు దాటిపోతుండుటతో, యివన్నీ చూస్తూ భరించలేక, గత సంవత్సరమునాడు జిల్లా సెక్రటేరియట్ లో ఆర్థిక విషయాలను చర్చకు తెచ్చాను. జిల్లానాయకులు సావధానముగా వినకపోగా, ఆ దేశంలో మెజారిటీ అంటూ చర్చించ వీలులేకుండా త్రోసివేశారు. యిక వేరుమార్గంలేకనే మహాసభలో హెచ్చరికగా చెప్పాను.

జరిగే కుంభకోణాలు అనేకముండగా జిల్లా పార్టీనాయకులు ఆమాత్రం విమర్శను కూడా భరించలేక, రమణయ్య కక్షవులతో కలసి పార్టీ నాయకులపై నిందలేస్తున్నాడు అంటున్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు నాపై ఎన్ని ఆక్రందనాలు చేసినా, పేరెత్తి బజారుకు రావద్దన్యాలని పిలుస్తున్నా, యిల్లాంటి వ్యక్తిగతవిషయాల్లో మాత్రం వివరాల్లోకి వెళ్లలేను, అందుకు క్షమించాలి.

నైతిక విలువలంటే ఏమిటో అర్థంచేసుకోలేని జిల్లానాయకులు కమ్యూనిస్టుపార్టీ ఎన్ని తప్పులుచేస్తున్నా, గ్రుడ్డినమ్మకంతో — అహంభావముతోకూడా — మేలుచేయాలను ప్రజలకే కీడు జరుగుచున్నా, అది నాకు సరిపోతుందో లేదో నమువరించలేని అనుమానాస్పదముగా నేయున్నా, నేటి నిజాయితీగల త్యాగపురుషులు కమ్యూనిస్టుపార్టీలో వున్నారు. మూఢ విశ్వాసముతో, కమ్యూనిస్టుపార్టీయే తమసర్వస్వం అన్న దీక్షతో కపటమెరుగని నిండుహృదయులు, నిస్వార్థపరులు కమ్యూనిస్టుపార్టీలో వున్నారు. అట్టివారందరికీ కళంకమెంట్టుందేమోనన్న సంశయమైనా లేకుండా, జిల్లా పార్టీనాయకులు వ్యవహరిస్తుంటే, అదో అచ్చుటొచ్చిన విరాళం లెక్కకు రాకుండా మింగేసారు, యిదో యీపద్ధులో అయిన దానికన్నా మించి ఖర్చుచూపుతున్నారు. అంటూ యిల్లాంటి నీతిమాలిన విషయాలు

—తరువాత 10 పేజీలో

భయ, భీభత్సాలతో 30 ఏళ్లు సాగిన స్టాలిన్ పాలన

—కృశ్చేవ్‌చే వెల్లడి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కృశ్చేవ్ స్టాలిన్ నిరంకుశ పాలనను గూర్చి, యిటీవల జరిగిన కమ్యూనిస్టుపార్టీ మహాసభలో మూడున్నర గంటలసేపు వుపన్యసించాడట. స్టాలిన్ పరిపాలనను గూర్చి కృశ్చేవ్ బయటపెట్టిన ముఖ్యవిషయాలు—

● ప్రతిపక్షాల్ని హతమార్చాలనే నినాదం స్టాలిన్ 1936లో యిచ్చాడు. అప్పటి నుండి వ్యతిరేకులను తుదముట్టించే కార్యక్రమం ప్రారంభమైంది.

● 17 వ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారందరిని, మహాసభఅనంతరం స్టాలిన్ తుదముట్టించాడు. అట్లా హత్య చేయబడినవారిసంఖ్య మహాసభకు హాజరైనవారిలో మూడొంతులమంది!

● జార్జియానివాసి, స్టాలిన్ ఆప్తమిత్రుడైన సెర్గియాన్ధోని 'హత్య చేయమంటావా? ఆత్మహత్య చేసుకొంటావా?' అని స్టాలిన్ అడిగాడు. అతను ఆత్మహత్య చేసుకున్నాడు.

● తనను బహిరంగంగా విమర్శించిందని, లెనిన్ సతిని, ఆమె లెనిన్ భార్యకాదని ప్రకటిస్తానని స్టాలిన్ భయపెట్టాడు. ఆమెను అవమాన పరచాడుకూడా!

● రాజద్రోహుల క్రింద 1937 లో మార్షల్ టుఖచవస్కి, రహస్యంగా విచారించబడిచంపిన్నాడు, ప్రతిభావంతులైన 5 వేలమంది ఆ వేసవ్ల వురితియ్యబడ్డారు. పార్టీ విద్రోహుల ఏరివేత ఫలితంగా మున్నూ చవ్చలారని పసిపిల్లలుకూడా చిత్రహింసలకు గురిచేయబడిరి.

● స్టాలిన్ తెలివి తక్కువతనంవల్ల రష్యా యుద్ధ ప్రమాదానికి గురియైనదని కృశ్చేవ్ అంటూ, అతని అజ్ఞానానికి నిదర్శనంగా యీ సాదృశ్యం యిచ్చాడు "యుద్ధాలకు అవసరమైన మ్యాపు ఏదో తెలియక, ఒక స్కూలుగ్లోబుతో యుద్ధచర్యలను నడిపించాడు"

● స్టాలిన్‌నుచూస్తే కమ్యూనిస్టు అగ్రనాయకులకుసైతం ఎంతభయమో యీ సంఘటనచూడండి. కృశ్చేవ్ అంటాడు—"యుద్ధానంతరం బహిరంగ సమావేశాలలో స్టాలిన్ పాల్గొంటున్నపుడు నన్ను ఒక విందులో స్టాలిన్ అవమానపరచాడు. నిందాపూర్వకంగా, అపహాస్యంగా నన్నుపిలిచి యుక్రేని యన్ నృత్యం చెయ్యమన్నాడు. నేను మారు మాటాడక ఆ నృత్యంచేశాను"

● తన ఆవరణంలోవున్న తన విగ్రహాలచుట్టూ పచార్ చేస్తూ, స్టాలిన్ తనకు తానే మెచ్చుకునేవాడట.

ఇవిగాక స్టాలిన్ రాక్షసపాలనను, క్రౌర్యాన్ని తెలియజేసే విషయాలు అనేకం బయటపడుతున్నాయి. ఆలస్యంగానయినా యివి బయటపడడం, ప్రజలకు మంచిదే!



ఉపాధ్యాయులశిక్షణకు ఒక సంవత్సరంకోర్సు

మూడు కేంద్రాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటన

నెల్లూరు ట్రెయినింగుకాలేజి వార్షికోత్సవంలో విద్యావిషయాలనుగూర్చి ముఖ్యమంత్రివుపన్యాసం

'వెనుకబడ్డ తాలూకాల అభివృద్ధికి ధని కులు పుదారంగా తోడ్పడాలే'



వాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షతవహించారు. జిల్లా కలెక్టరు శ్రీ మొహియుల్లాసాహెబ్

పేడూరు పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఈ నెల 16 తేది ఉ॥ 9 Noకు నెల్లూరు తాలూకా పేడూరు గ్రామంలో స్థానికాభ్యుదయ నిధి ప్రణాళికక్రింద నిర్మితమైన పాఠశాల భవన ప్రవేశోత్సవం ముఖ్యమంత్రి శ్రీ దొడ్డ వాడ గోపాలరెడ్డిగారిచే గావింపబడినది. పాఠశాల ఆవరణంలో జరిగిన సభకు శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి గారధ్యక్షతె వహించారు. విద్రగుంట సెటిల్‌మెంటు మ్యాన్ లలో పనిచేస్తున్న మాల్ ఇన్‌స్ట్రక్టర్ శ్రీ టి. రామలింగస్వామి ప్రార్థన పలికిరి.

ప్రారంభోపన్యాసం శ్రీ వంగల్లు కోదండ రామిరెడ్డిగారు ఆఫర్కాలో ప్రారంభించ బడిన జాతీయ విస్తరణ పథకానికి ప్రజల సహకారాన్ని అభ్యర్థిస్తూ, యీ పథకం లేని చోట్ల స్థానికాభివృద్ధి ప్రణాళికక్రింద గ్రామాభ్యుదయానికి అవకాశం కల్పించబడాలనీ, సిమెంటు, యినుము కొరతవల్ల మార్చి 31 తేదీలోగా ఆసేక స్థానికాభివృద్ధి ప్రణాళికల పనిపూర్తికాలేదని, కాబట్టి కాలాన్ని పొడిగించవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

పిమ్మట జిల్లాకలెక్టరు శ్రీ మొహియుల్లా మాట్లాడుచూ, 10 తేది ప్రారంభించబడిన జాతీయ విస్తరణ స్కీమ్‌క్రింద జరుగుపనులను వివరించారు. గ్రామ ప్రజల వుత్సాహానికి పాఠశాల భవనం ఒక నిదర్శనమనిరి. పాఠశాలకు 25 సెంట్ల స్థలమును దానమొసగిన శ్రీ నాగిరెడ్డి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతె వెల్లడించారు.

డెల్టా ప్రాంతాలలో ధనవంతులు వెనుకబడిన తాలూకాల అభివృద్ధికి విరాళాలియ్యడం ధర్మమనిచెప్పి, ఆ కొరిత్తి యభిప్రాయానికి ప్రారంభోత్సవ సూచకంగా 1956-57వ సాదికి రు. 1000/- విరాళంగా యిచ్చారు. ఈ సాంప్రదాయము ధనవంతులనుసరించి పలు సిందిగా కోరారు. మార్చి నెల 31 తేదీలోగా స్థానికాభివృద్ధి ప్రణాళికలకు ప్రత్యేకించిన మొత్తాలు లాప్సుగావుండా మాస్తానని హామీ

ఉల్లాసంగా, వైభవంగాజరిగిన రివిన్యూ ఉద్యోగులఆటలపోటీ

యిచ్చారు. మూడవపథారం వరకు వుచిత విద్య సంస్కరణ పథకమును యీ ఏడాది జూలై నుండి అమలు జరుపుస్వామిని, అందుకు రు. 15 లక్షలు వ్యయమౌతుందనీ, చేసిన పెద్ద పనులలో యిదొకటనీ చెప్పారు. పేడూరు గ్రామాభివృద్ధి ప్రయత్నాలను అభినందిస్తూ, ఈ పాఠశాల భవనంలో విద్యాబోధనం జరిగి, వారు దేశానికి ఉపయోగపడగలరని, ఆశిస్తున్నానన్నారు.

గ్రామస్థులేర్పాటుచేసిన ఆల్పాహారవిందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కడపట అకేలి మల్లికార్జునయ్యగారు, జాతీయ వికాస పథక తాత్పర్యమును హృద్యంగా వివరించిరి.

గారు ప్రారంభంలో మాట్లాడుచూ ఆటల పోటీల ప్రాధాన్యతను వివరించారు.

ఆటలు అవి వుద్యోగవర్గానికి మానసిక, శారీరక వుత్సాహాన్ని కలిగిస్తాయని చెప్పారు. కావున ప్రభుత్వ కల్పించిన యీ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని వుద్బోధించారు. ఈవాడి యిక్కడ ప్రదర్శించిన ఉత్సాహము, ఉల్లాసము, పరిణామము ప్రశంసించారు.

నెల్లూరు సిటిజన్స్ అసోసియేషన్ తరపుని శ్రీమతి గంగోపాధ్యాయగారు ఆటలపోటీలలో పాల్గొనువారికి బహుమతులందించిరి.

—కొనవ 8 పేజీలో

శ్రీ గోపాలరెడ్డిగారి సంచారం

తర్వాత గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ యస్. కె. సేత్ గారు మాట్లాడిరి. మనదేశ పురోభివృద్ధికి విద్యావ్యాప్తి అత్యవసరమైన విషయమనీ, కీలం క్షామం అన్ని విద్యవల్ల బలి స్తాయనీ చెప్పారు.

తదనంతరం, పేడూరు పంచాయతీవారు ముఖ్యమంత్రికి వినతి పత్రమును సమర్పించారు. పద్యరత్నములంకూడ సమర్పించబడినవి. శ్రీ ఆకేలి మల్లికార్జునయ్యగారు గంభీరంగా పద్యా లను చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభో త్సవంచేస్తూ, పాఠశాలకు స్థలమును దానమి చ్చిన రామకృష్ణారెడ్డిగారికి, నిర్మాణంలో తోడ్పడిన పంచాయతీకి, గ్రామస్థులకుఅభివా దము లందచేసిరి. స్థానికాభివృద్ధి ప్రణాళికలను గురించిమాట్లాడుచూ, వాటికి ప్రజలుమాపు విరాళం పశం యివ్వనుని వెనుకబడిన తాలూ కాలవారిని ఆదరణం చేయుజసంకాదనీ,

* * *

రివెన్యూశాఖోద్యోగుల ఆనందోత్సవాలు

ఈ నెల 16 తేది సా. 3-30 నుండి రాత్రి 7 గం.ను నెల్లూరు దర్గామిట్టలోని హోలీ గ్రౌండ్సులో నెల్లూరు రెవెన్యూశాఖోద్యోగుల ఆటలపోటీలు ఉల్లాసంగా వైభవంగా జరిగాయి. జిల్లాలో వివిధ తాలూకాలనుండి వచ్చిన రెవెన్యూశాఖోద్యోగులు, 14, 15 తేదులలో నెల్లూరుపట్టణంలో వివిధస్థూర్త మైదానాలలో జరిగిన హోటీలలో పాల్గొన్నారు. 16 తేది మార్చింగ్ కేసవంటి కొన్ని ఆటలపోటీలు హోలీ మైదానంలో జరిగినవి. రెవెన్యూ ఉద్యోగుల ఆటలపోటీలు ఆనందోత్సాహంగామారినవి, ఇతరశాఖల వుద్యోగులు, ఉద్యోగుల భార్యలు కొందరు, అధికారి ప్రముఖులు కొందను గూడ ఆటలపోటీలలో పాల్గొన్నారు.

ఈ వుత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ దొడ్డ



Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1.

కోడెదూడ పోయింది

మెడపట్టు నలుపు, ముందు కాళ్ళ పైన కాళ్ళదిగువ పంకేళ్ళుపున్న 4 అంగుళముల పొడుగు నిల్వకొమ్ములున్న, తెలుపురంగున్న, సుమారు 4 జానల యెత్తున్న గల కోడె దూడను గూడూరు పడవపాలెంలో కట్టివేసి యుండగా 15 దినముల క్రిందట తప్పించుకు పోయింది. పోలికలు తెలిపినవారికి ఇనాం ఇస్తాం.

—అన్నంగి రాఘవులు.
పీరారెడ్డిపల్లె - గూడూరుపోస్టు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 623 of 1955.

మూలంరెడ్డి బాలసరస్వతిమ్మ —వాది.
వారణాశి సుబ్రమణ్యం —ప్రతివాది.

యీ నెంబరున దావా అదుమూనవస్త్రాలు తాలూకు అసలు ఫాయిదాలు రూ. 3001-5-6 లకు, దావా ప్రకారము నీ మీద డిక్రీప్యాస్ చేయుమని దావా చేసినందులకు దావానోటీసులు నిమిత్తము 29-3-56 తేది వేయుచున్నారు. పై తేదీన పగలు 10 గం॥కు కోర్టులో నీవు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది.

—కె. కోదండరామయ్య, వాదిఅడ్వొకేటు.

బాపట్ల సబ్ కోర్టులో

S. C. 151 of 54. E. P. 414 of 55,

ఆర కోటిరత్నము ... —వాది.
నల్లమోతు వెంకటక్రిష్ణయ్యవగైరా—ప్రతివాద్లు.

గుంటూరు డి॥ బాపట్ల సబు డి॥ లో చేరిన కాకుమాను గ్రామంలోని ప్రతివాద్లు తాలూకు వాది తరఫున జప్తీఅయినట్టిన్ని వేలం కావలసిన ఆస్థివివరము:-

డి॥ నె 200/4 రు. రు. 6-6-0 లు విస్తీర్ణంగల యం 2-56 ట్లు శేరిమెట్ట.

—వేలము 25-6-56 తేది.
—వెంకట్రామ నారాయణరావు, అడ్వొకేటు

జమీన్ రైతు

23—3—56 తేది శుక్రవారం
శ్రీ మన్మథ ఫాల్గుణ శుద్ధ ద్వాదశి

పాకిస్థాన్ దాడులు

భారతసరిహద్దులపై పాకిస్థాన్ సాగిస్తున్న దాడులు రోజురోజుకు ఎక్కువై పోతున్నవి.

ఒకవైపు దౌర్జన్యంగా భారత భూభాగంలో ప్రవేశించి కాల్పులుసాగిస్తూ, కరాచీలో వున్న పాకిస్థాన్ అధిపతులు, భారతదేశం దురాక్రమణకు ప్రయత్నిస్తున్నదని విష ప్రచారం చేస్తున్నారు.

తమ దేశంలో ప్రభుత్వంపై ప్రజలకుఅసంతృప్తి కలిగినప్పుడల్లా, యుద్ధ నినాదాలివ్వడం, భారతదేశంపై ద్వేషాన్ని రెచ్చగొట్టడం, ఆ విధంగా ప్రజలదృష్టిని త్రిప్పడం పాకిస్థాన్ పాలకులకు పరిపాటి అయిపోయింది. అందులో యిప్పుడు అమెరికా సైనికసహాయం అందుతున్నది కాబట్టి, పాకిస్థాన్ అహంభావానికి మేరలేకుండావున్నది. తనసైనికశక్తితో భారతదేశాన్ని బెదరగొట్టి తన స్వార్థాన్ని సాధించుకోవచ్చునని పాకిస్థాన్ దురభిప్రాయం. పాకిస్థాన్ చేసు జరుపుతున్న దాడుల అంతర్యమూ ఇదే.

ప్రధాని నెహ్రూ చెప్పినట్లు నెహ్రూ వాల్ సంఘటనను గుర్తుకుదెచ్చుకుంటే ఎవరు దురాక్రమణదారులైంది తెలుస్తుంది. తప్పు పాకిస్థానుదని నిష్పాక్షిక విదేశీయు పరిశీలకులు తీర్పు చెప్పగా, పాకిస్థాన్ ప్రధాని చెంపలేసుకోని, కాగితులను శిక్షిస్తాననికూడా చెప్పారు. ఈ నాటికది జరగలేదు. దీని భావమేమిటి? ఎవరికి దురాక్రమణవాంఛవుండేది, ఎవరు దురాక్రమణలకు పురికొల్పుతున్నా? దీనివల్ల స్పష్టమౌతున్నదిగదా!

మొన్న పాకిస్థాన్ ప్రధాని ఆ పార్లమెంటులో భారతదేశంపై చేసిన ... ప్రచారం హేయమైంది. మన దేశంపై యింతనీచంగా ఆరోపణలు చేస్తూ, నిర్యుద్ధ ప్రకటన జరగాలని ప్రకటించడం ఆశ్చర్యంగావుంది. దీని వెనుక ఏమి కుతంత్రమున్నదో ముమ్ముందుగాని అర్థంకాదు.

పాకిస్థాన్ యీ నాడు ఏకుట్రతోనో నిర్యుద్ధ సూచనచేస్తే, భారతప్రధాని నెహ్రూ ఎప్పుడో పాకిస్థాన్ ప్రథమ ప్రధానికే యీ ప్రతిపాదన గావించారు. ఇంతకాలంగా అవసరంగా కనుపించని యీ నిర్యుద్ధసంధి, పాకిస్థాన్ నాయకులకు యీ నాడు ఎందుకు అవసరంగా కనుపిస్తున్నదో ఆలోచించదగియున్నది. పాకిస్థాన్ ఏదురుద్దేశ్యంతో యీసూచన చేసినా యిండియా ప్రధాని దానికి సిద్ధమేనని ప్రకటించాడు. ఈసూచన చేసినందుకు సంతోషించాడు. తానే యికముందు చొరవతీసుకోని యీ విషయమై కృషి చేయగలనన్నారు.

నిర్యుద్ధ ప్రతిపాదన పాతది. దాని తర్వాత పంచశీల సూత్రాలు అమలుకు వచ్చాయి. పాకిస్థాన్ యిండియా మిత్రత్వాన్నికోరే పక్షంలో, స్నేహితులుగా సహజీవనాన్ని నిజమైన సంకల్పంవుండేపక్షంలో యీ అయిదు సూత్రాలను పాకిస్థాన్ ఆమోదించడం అవసరం. వివాదాల పరిష్కారానికి సైనిక బల ప్రదర్శనమే మార్గమని భారతదేశం ఏనాడూ భావించలేదు. అదికూడదని దాని భావం. దానికి నిదర్శనమే పంచశీల.

పాకిస్థాన్ యుద్ధ వాతావరణాన్ని కల్పించి, యిండియాపై ఒత్తిడి తేదలిస్తే, అది ఏమాత్రం ఫలించదు. న్యాయము, ధర్మమునోరకు ఎదురించితీరుతుంది. ఇంతటనైనా పాకిస్థాన్ ప్రభుత్వం సరిహద్దు దాడులను విరమించి, రాయబారాలద్వారా సమస్యల పరిష్కారానికి పూనుకోనుగాకయని కోరుతున్నాము.

నెల్లూరు సబ్‌జడ్జిగారి కోర్టులో

O. S. No. 81 of 1951. E. P. No. 27 of 1955

The Joint Mica Export Company represented by two of its partners Obba Reddy Kodanda Rama Reddy & another- —వాదులు.

(1) Siddareddy Venkureddy & another. —ప్రతివాదులు.

ఇందువల్ల తెలియచేయడమేమనగా:- యీ నెంబరున యిందుక్రింద వివరించిన 1-వ ప్రతివాదికి హక్కు అనుభవంగల షెడ్యూలుదాఖలా ఆస్థిని పై కోర్టువారివల్ల నెల్లూరు జిల్లాకోర్టుఆవరణంలో 23-4-56 తేదిన పా॥ 4 గం॥కు బహిరంగమైన వేలం వేయబడును.

ఆస్థిషెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా అల్లూరు సబ్ రిజిష్ట్రరులో చేరిన కోవూరు తాలూకా వావిళ్ల గ్రామంలో యీ నెంబరున 1-వ ప్రతివాదికి హక్కు అనుభవంగలభూములు:

నెంబరు:	పట్టా:	సర్వే:	యినాం—కోరు:	మెట్ట—మాగ్గి:	విస్తీర్ణం:	క్రియం:
1	129	314/A	కోరు	మెట్టతోట	1—70	
2	,,	13-91	,,	మాగ్గి	0—01	
3	,,	16-G-3	,,	,,	0—40	
4	,,	53-D	,,	,,	1—17	రు. 2500/-
5	,,	54-A	,,	,,	0—77	
6	,,	57-A	,,	,,	0—92	రు. 2000/-
7	,,	57-13	,,	,,	0—48	
8	,,	59-A	,,	,,	2—23	రు. 4000/-
9	,,	61-13	,,	,,	1—18	
10	1632	55	యినాం	,,	1—52	

—కె. వి. రమణారెడ్డి – వాదుల అడ్వొకేటు.

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 137 of 1955, E. P. No. 411 of 1955.

వోరుగంటి వెంకటయ్య ... ... —వాది.
గుత్తా నరసయ్య, సాకిన్, చాగలకొండమజరా, గోర్లవారిపల్లె వుదయగిరి తా॥—ప్రతివాది

యీక్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్థి 23-4-56 తేదిన యీ కోర్టువద్ద వేలం జరుగును.

— ఆస్థిషెడ్యూలు —

వుదయగిరి తా॥ చాగలకొండమజరా గోర్లవారిపల్లెలో ప్రతివాదికి హక్కుగల ఆస్థివివరం:-

(1) నె 275 రు పట్టామాగాణి గోర్లవారిపల్లెదారి తూర్పు సర్వే నె 125 4/3 రు యం 0—11 ట్లు రు. 150/- లు
(2) డిటో డిటో పలుగువారిమడి సర్వే 179-R/2 యం 0—19 ట్లు రు. 240/- లు
(3) డిటో డిటో మేటితోట సర్వే 364-A/5 యం 0—28 ట్లు రు. 300/- లు
(4) డిటో డిటో పూరబావితోట సర్వే 124-G యం 0—65 ట్లు రు. 700/- లు

—పసుమర్తి సత్యనారాయణ – వాది అడ్వొకేటు.

'శ్రమశ్రీ' శ్రీమతి కనకమ్మ

శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ నూత్నభవనాలను ప్రారంభిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారి ప్రశంస

ఈ నెల 17 తేది సా. 5 గం.కు జాతిపిత ఆశుపత్రి సన్నిధిలో నిర్మింపబడిన కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ నూతనభవనములకు ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జేశారు. వాటిసభకు శ్రీ రేబాల దశరధరామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. పురప్రముఖులు, వివిధ శాఖాధికారులు, మహిళలు, విద్యార్థులు, విద్యార్థినులనేకులు ప్రారంభోత్సవంలో వుత్సాహంగా పాల్గొన్నారు.

డెవలప్‌మెంటు గ్రాంటుతో నిర్మితమైన బ్లాకు ప్రారంభోత్సవంతోపాటు, శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు, పొన్నలూరు కోటారెడ్డి, దేవిరెడ్డి రామమ్మ, పెనుబల్లి రమణారెడ్డి, నాకలపాటి వెంకురెడ్డి, కాకాని వేణుగోపాలరెడ్డిగారల వ్యక్తిగత విరాళములతో ప్రత్యేకంగా నిర్మించబడిన గదుల ప్రవేశోత్సవంగూడా జరిగింది.

కుమారి బి. లక్ష్మీదేవి (మృత్యుంజయుల కుమార్తె) ప్రార్థనతో సభప్రారంభమైంది. పిమ్మట, శ్రీ శివారెడ్డి విరచిత పద్యరత్నములను అకిలి మల్లికార్జునయ్య, సహజగంభీర స్వరంతో చదివి సభాస్థలిని ప్రతిధ్వనింపజేసిరి.



శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయంలో శివరాత్రినాడు జరిగిన కస్తూరిబా వర్థంతి సందర్భంలో పతాక వందనంగావిస్తున్న మంత్రి శ్రీ డి.సంజీవయ్య.

తదుపరి విద్యాలయకమిటీ కార్యదర్శిని శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ గారు ముఖ్యమంత్రికి, సభాధ్యక్షునికి, సదస్యులకు స్వాగతవచనం పలికిరి. సమ్మేళనకమిటీ నివేదికను సమర్పిస్తూ శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం పుట్టుపూర్వోత్తరాలను, అందు జరపబడు వృత్తివిద్యావిధానము, శిక్షణ గురించి వివరించారు. అక్కడ శిక్షణపొందుతున్న విద్యార్థినులలో నాటికి 80 మంది పరీక్షలలో వుత్తీర్ణులు గావడం, విద్యాలయం యొక్క స్థాయిని తెలియజేస్తున్నదనిరి. నెలకు విద్యార్థినికి రు.18లు వంతున హాస్టలుసౌకర్యం ఏర్పాటుచేయబడిందని చెప్పి వచ్చే ఏడాది నుండి ఎక్కువమంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్పులు మంజూరుజేయబడునట్లుల చూడవలసినదిగా ప్రభుత్వమును అభ్యర్థించారు. 280 అంకణముల స్థలమును విద్యాలయానికి ఉచితంగా యిచ్చినందుకు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని, నాల్గువేల రూపాయల విరాళమొసగి భవన నిర్మాణానికి తోడ్పడినందుకు ప్లానింగ్ శాఖవారిని, గదుల నిర్మాణమునకు విరాళములొసగి సహాయపడిన దాతలను కమిటీతరఫున శ్రీమతి లక్ష్మీబాయమ్మ గారు అభివాదములందజేశారు. భవననిర్మాణ కార్యక్రమంలో ఉచితసేవలందజేసినందుకు, బిల్డింగ్ మేస్త్రీ బొజ్జా వెంకటరత్నంగారికి తదితరులకు ధన్యవాదము లర్పించారు. శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ సంస్థాపకురాలు శ్రీమతి పొణకా కనకమ్మగారు ఆ సంస్థ పురోభివృద్ధికి నిరంతరం కృషిచేయగలందులకు ఆమెకుసంపూర్ణాయురారోగ్యములొసగి యీ సంస్థకు సేవ యొనర్చుభాగ్యం కలిగించాలని దేవుని ప్రార్థించారు.

సభాధ్యక్షులు శ్రీ రేబాల దశరధరామరెడ్డిగారు మాట్లాడుచూ, శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ సంస్థాపకురాలు శ్రీమతి పొణకా కనకమ్మగారి సేవల నుగ్గడించుచూ,

—కొరవ 12 పేజీలో

● విశాలాంధ్ర అధికార ప్రకటన వెలువడింది. బళ్లారి పోయింది. ఏరాష్ట్రానికిలేని అతుకులబొంత పేరు మన కేర్పడింది. రాజధాని, హైకోర్టు స్థానాలు తెల్పబడలేదు. హైదరాబాద్ హైకోర్టురద్దు. తెలంగాణాపై ఆంధ్ర హైకోర్టుకు అధికారం- పంజాబ్ సమస్య తీరింది. బీహారు, బెంగాలు ఏకీకరణకు బిల్లులో అవకాశంలేదు.

● మంత్రివర్గాల అస్థిరత్వములో పాతసింధు, ట్రావన్కూరు తిరువాన్కూరుకంటే మెరుగనిపిస్తున్నది. ప్రెసిడెంటుపాలన వుద్దేశ్యం లేకపోతే, ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రివర్గమే శరణ్యమేమో!

● భారతదేశమిత్రుడు, హితుడు మౌంట్‌బాటన్‌కు అపూర్వస్వాగత మివ్వబడింది. వీరిరాక, మన నౌకాదళాభివృద్ధికి దోహదమిచ్చుగాక!



ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వెలగపూడి రామకృష్ణగారి షష్టిపూర్తి సందర్భంలో మద్రాసులో పెద్ద అభినందనసభ జరిగింది. ఆ సభలో రామకృష్ణగారు వుపన్యసించడం యీ చిత్రంలో చూడవచ్చు. వారికి కుడివైపు చల్లపల్లిరాజా, ఎడమవైపు ముత్తయ్యచెట్టియార్ గారలున్నారు.

—ఈవారంలో— మన దేశం

జనవరి 16 తేది ప్రకటింపబడిన నిర్ణయాలు పోను, రాష్ట్రపునర్నిర్మాణ సంఘ సూచనలపై, అపరిష్కృతంగా వుండిన ఆంధ్ర, పంజాబు రాష్ట్రాల విషయంలో, కేంద్రప్రభుత్వం, యీ 16 తేది తన తీర్మానాలు ప్రకటించింది. ఈవారంలో మనదేశంలో చెప్పుకోదగిన ముఖ్యవిషయం యిదే.

కేంద్రానికి యివి రెండు గడ్డు సమస్యలుగా వుండినవి. రెండూ అందరికీ ఆమోదకరంగా పరిష్కారమైనవి.

దేశాన్ని 15 రాష్ట్రాలుగా, ఏడు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయించింది. దేశాన్ని అయిదు మండలాలుగా విభజించి, మండల సంఘాలు ఏర్పరచి, రాష్ట్రాల మధ్యవచ్చు వివాదాలను పరిష్కరిస్తూ, ఆయా రాష్ట్రాల పరిపాలనను పరిశీలించే అవకాశం కలుగజేయబడింది. ఇవి కేవలం సలహా సంఘాలేగాని, వీటికి రాష్ట్రాలపై ఎలాంటి అధికారాలూ వుండవు.

కాబట్టి, యిక ఆ ప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చాల్సిన అవసరంలేదని బిల్లులో అభిప్రాయం వెలిబుచ్చబడింది. అంటే తెలంగాణ దర్శనకాలంవ నిర్మాణం నిరాఘాటంగా జరిగిపోతుంది కాబట్టి, ఆ ప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చాల్సిన అవసరమేమిటి అని ప్రభుత్వాధిపతుల అభిప్రాయం. కాని బళ్లారినగరం, పరిసరప్రాంతం తెలుగువారిస్థితి ఏమిటో ఆ నేడు వారి ఆలోచనలోరాలేదు.

కన్నడులు అధిక సంఖ్యాకులుగా వున్నారని బళ్లారిని మైసూరులో కలిపినప్పుడు, కోలారులాంటి తెలుగుజిల్లాలను, ఒరిస్సాలోని ఆంధ్రప్రాంతాలను ఆంధ్రలో చేర్చాలనే న్యాయమైన ఆలోచన యీ నాయకుల కెందుకు కలుగదు? ఈ బిల్లుపై రాష్ట్రశాసనసభలు చర్చించి, అభిప్రాయాలు తెల్పాల

ఆంధ్ర - తెలంగాణా శాసనసభలోకూడా సభ్యులుగా వుంటారు. 1957లో పార్లమెంటుతోపాటు, తెలంగాణాలో శాసనసభకు కూడా ఎన్నికలుంటాయి. క్రొత్తరాష్ట్రం అవతరించే అక్టోబరునుండి, 1957లో జనరల్ ఎన్నికలు పూర్తిఅయ్యేవరకు రెండుప్రాంతాల లోని శాసనసభ్యులచే ఎన్నుకో

బడే ప్రభుత్వమే అధికారంలో వుంటుంది.

రాష్ట్రాల పునర్వ్యవస్థలో చిక్కుగావుండిన పంజాబు సమస్యకూడా పరిష్కరింపబడింది. పంజాబులో పెప్సూరాష్ట్రాన్ని మాత్రం కలుపుతున్నారు. హిమాచలప్రదేశ్‌ను కొంతకాలం కేంద్రపాలనక్రింద వుంచుటకు నిర్ణయించారు. అయితే ఎప్పుడైనా అది పంజాబులో చేరగలదని స్పష్టంచేశారు. పంజాబు క్రొత్తరాష్ట్రంలోని సిఖు, హిందూప్రాంతాలకు వేరువేరుగా అభివృద్ధి సంఘాలుంటాయి.

బిల్లులో ముఖ్యంగా గమనించదగిన మరొక అంశం బీహారు, బెంగాలు ఏకీకరణకు అవకాశం కల్పించకపోవడం. అయితే యీ ప్రతి

—తరువ 12 పేజీలో

క్రొత్త రాష్ట్రాల శాసనసభల బలం : లోక్, రాజ్యసభలలో ప్రాతినిధ్యం

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణప్రకారం ఏర్పడే క్రొత్తరాష్ట్రాల శాసనసభలబలమూ, లోకసభ, రాజ్యసభలలో ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం వివరాలు దిగువ పట్టికలో యిస్తున్నాము.

రాష్ట్రము	లోకసభ	రాష్ట్రశాసనసభ	రాజ్యసభ
1. ఆంధ్ర-తెలంగాణా	43	301	18
2. అస్సాం	12	108	7
3. బీహార్	55	330	23
4. గుజరాత్	22	154	11
5. కేరళ	18	126	9
6. మధ్యప్రదేశ్	36	288	16
7. మద్రాసు	41	205	17
8. మహారాష్ట్ర	40	240	17
9. మైసూరు	26	182	12
10. ఒరిస్సా	20	140	10
11. పంజాబు	22	154	11
12. రాజస్థాన్	22	176	10
13. ఉత్తరప్రదేశ్	86	430	34
14. పశ్చిమబెంగాల్	34	238	15
15. జమ్ము-కాశ్మీరు	6	—	4
కేంద్రపాలిత ప్రాంతాలు			
1. బొంబాయి	5	—	3
2. ఢిల్లీ	4	—	2
3. హిమాచల్ ప్రదేశ్	3	—	1
4. మణిపూర్	2	—	1
5. త్రిపుర	2	—	1

ఏరాష్ట్రానికీలేని అతుకులబొంత పేరు ఆంధ్రకు దేనికి?

హైదరాబాదులోని తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చుటకు నిర్ణయించబడింది. ప్రజాభిమతాన్నిబట్టే యిలానిర్ణయిస్తున్నామని కూడా ప్రభుత్వం వెలిబుచ్చింది. ఈ రాష్ట్రానికి 'ఆంధ్ర-తెలంగాణా' అనికూడా నామకరణంచేశారు. రాజధాని ఎక్కడైంది యీ బిల్లులో ప్రకటించలేదు. క్రొత్త రాష్ట్రంగవర్నరు దీనిని నిర్ణయిస్తారట. హైదరాబాద్ హైకోర్టు రద్దుచేయబడి, తెలంగాణా ప్రాంతంపై ఆంధ్రహైకోర్టుకు అధికారం కల్పించబడింది. హైకోర్టు స్థానం ఎక్కడైంది, హైకోర్టుగాని డివిజన్ బెంచీకూడా నెలకొల్పబడేది లేనిదికూడా, తర్వాత నిర్ణయమయ్యేట్లున్నది.

బళ్ళారివిషయంలో ఆంధ్రులకు అన్యాయం జరగనే జరిగింది. ఫజలాలీసంఘం ఏ వుద్దేశ్యంతో బళ్ళారిప్రాంతం ఆంధ్రలోచేరాలని అభిప్రాయపడిందో, ఆ వుద్దేశ్యం నెరవేరింది

కాబట్టి, అతుకులబొంతగావున్న పేరుమార్పు విషయంలో, బళ్లారివిషయంలో ఖచ్చితమైన సూచనలు యివ్వవలసివుంటుంది.

పంజాబులో పెప్సూచేరితే పంజాబు — పెప్సూ అని పేరుపెట్టలేదు; మధ్యప్రదేశ్‌లో మధ్యభారత్ చేరితే పేరుమార్చలేదు; విదర్భనుచేర్చిన మహారాష్ట్రకు రెండుప్రాంతాల పేర్లు రాలేదు; గుజరాత్‌లో సౌరాష్ట్రం చేరినందువల్ల పేరుమార్పు సంభవించలేదు. తిరువాన్కూరు — కొచ్చిన్ ఆనేపేరు కేరళ అని మార్చబడింది. ఇన్ని రాష్ట్రాలకు పేరులో అతుకు పెట్టకుండా, ఆంధ్రప్రాంతానికి మాత్రమే అతుకు పెట్టడం ఆశ్చర్యంగా వున్నది. తెలుగువారంటే ఆగ్రనాయకుల కెందుకో యింత చిన్నచూపు!

ఆంధ్రకు సంబంధించిన మరొక ముఖ్యమైన విషయం, 1960 వరకు ఆంధ్రశాసనసభకు ఎన్నికలుండవు. ప్రస్తుత శాసనసభ్యులే

నెల్లూరు వుబ్బళ్ళు

విమర్శకుడు

నెల్లూరు సబ్‌కోర్టులో

O. S. 284 of 53 E. P. 143 of 55

(1) [illegible] (Died) వ్యతిరేకులు
... —ప్రతివాదులు.

పేర్కొనబడిన యీ కొందరు యీ క్రింది విధంగా కాబట్టి (ప్రతివాదులు తమలో ఒకర్తెకి యీ కొందరు వ్యతిరేకి కాని పెద్దలు వుద్దేశ్యపడ్డారు 9-4-1956 నేడు జరిగించుటకు వీలు లేదుయను.

ముఖ్యాంశాలు:- కావలి మునిసిపల్టీలో వీధి దీపములను [illegible] ప్రతివాదులు (1) నం. 258 రు వుట్టి కాకుండా రూపాలు పన్ను వసూలు నం. 3476 రు. 8.65 పైసలు రు. 1-38 పైసలు హద్దులు: [తూ] గొల్ల పూటి యింటి వారి కట్టి, కోమలి కేపి అప్పయ్య వాస్తవాలు [ప] [illegible] పంకాలెడ్డి, మందిర కోటయ్యగారి ధనము. [ప] గొ [illegible] అప్పయ్యగారి భూమి. [ఉ] మందిర వెంకయ్య ల. వ్యాపార వ్యవహారములు. యీ [illegible] రు. 1-38 పట్టు చిద్దాంశములు రు.700-0-0లు

(2) పిలా గ్రామంలో నం. 431 రు పట్టా కోమలెట్ట పన్ను నం. 207-A రు రు. 4-34 పైసలు రు. 0-38 పైసలు నం. 449 రు పట్టా కోమలెట్ట పన్ను నం. 270 రు రు. 3-44 పైసలు రు. 0-57 పైసలు పన్నులు: [తూ] మందిర కోటయ్య వ్యవహారాలు [ప] [illegible] [ఉ] పంకాలెడ్డి వెంకన్న భూమి. యీ [illegible] రు. 0-98 పైసలు చిద్దాంశములు రు.500-0-0లు

—శ్రీ కాసుకుర్తి వెంకయ్య గారు — వకీలు.

కావలి డిం ముం కోర్టులో

దావా నం. 198/54

[illegible] ... —వాది.
[illegible] } —ప్రతివాదులు.

యీ క్రింది విధంగా దావాలో వ్రాతిపాదన నే. 23-4-56 నేడు జరిగించవలసిన నిమిత్తం కోరుచున్నాము.

ముఖ్యాంశాలు:- కావలి మునిసిపల్టీలో వీధి దీపములను [illegible] ప్రతివాదులు (1) నం. 258 రు పట్టా కోమలెట్ట పన్ను నం. 3476 రు. 8.65 పైసలు రు. 1-38 పైసలు హద్దులు: [తూ] గొల్ల పూటి యింటి వారి కట్టి, కోమలి కేపి అప్పయ్య వాస్తవాలు [ప] [illegible] పంకాలెడ్డి, మందిర కోటయ్యగారి ధనము. [ప] గొ [illegible] అప్పయ్యగారి భూమి. [ఉ] మందిర వెంకయ్య ల. వ్యాపార వ్యవహారములు. యీ [illegible] రు. 1-38 పట్టు చిద్దాంశములు రు.700-0-0లు

(2) పిలా గ్రామంలో నం. 431 రు పట్టా కోమలెట్ట పన్ను నం. 207-A రు రు. 4-34 పైసలు రు. 0-38 పైసలు నం. 449 రు పట్టా కోమలెట్ట పన్ను నం. 270 రు రు. 3-44 పైసలు రు. 0-57 పైసలు పన్నులు: [తూ] మందిర కోటయ్య వ్యవహారాలు [ప] [illegible] [ఉ] పంకాలెడ్డి వెంకన్న భూమి. యీ [illegible] రు. 0-98 పైసలు చిద్దాంశములు రు.500-0-0లు

—శ్రీ కాసుకుర్తి వెంకయ్య గారు — వకీలు.

కనిగిరి డిం ముం కోర్టులో

నెల్లూరు నం. 894/1955

[illegible] ... —వాది.
1. [illegible]
2. [illegible] } —ప్రతివాదులు.

వాదిని మీరు 26.11.52 తేదీనాయించి యిచ్చిన పత్రి [illegible] [illegible] [illegible] రు. 2,37-7-0 లను రాబట్టి కోరుచున్నాము మా ఆక్షేపణ లేమైనా వో. 6-4-56 వ తేదీలోపల మీరు వాదిని [illegible] [illegible] [illegible]

నెల్లూరు నార్తు వర్కిలి కో.ఆపరేటివు సొసైటిల డెప్యూటి రిజిస్ట్రారువారి కోర్టులో

క్లర్కుల నం. 241/55-56 రు.

వెల్లాగుట్లా కో.ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి ... —వాది.

వల్లం చినవేంకటం యొక్క కుమారుడు వల్లం లక్ష్మీనరసయ్య ... —ప్రతివాది.

(2) కేసు వీరాబత్తిని వీరయ్య యొక్క వారసులు:. (1) భార్య వీరాబత్తిని ఆదెమ్మ, మూలపేట, నెల్లూరు (2) కుమారుడు వీరాబత్తిని జయరాంకొట్టే, మూలపేట, నెల్లూరు (3) కుమారుడు వీరాబత్తిని జానకిరామయ్య, మైనరు తరుపువారుని గార్డియన్ తల్లి ఆదెమ్మ మూలపేట - నెల్లూరు.

వాకియొక్క నెల్లూరులోని డిపోలలో మేనేజరుగా పనిచేయుము పరకులతరుపులక్రిందకు రూ. 9627-5-1 ల 1.వప్రతివాదిగను వల్లం లక్ష్మీనరసయ్య వల్లన్నూ పవరు లక్ష్మీనరసయ్య పట్యూసు జారీచేయుడుగాయున్న వీరాబత్తిని వీరయ్య వల్లనూ రాబట్టు కొనుటకుగాను వాదులు దాఖలుచేసియున్నారు. పవరు వాదవిచారణనిమిత్తము పై కోర్టు వారియెదుట 31-3-1956 తేది పగలు 2 గంటలకు హాయిదా చేయబడియున్నది. ఆనాటిన ప్రతివాదులు కోర్టువారియెదుట స్వయముగా తమకుందు యాపత్తరికార్డులతోటి హాజరు కావలసి వదిగి యిందుమూలకముగ నోటీసు చేయబడినది. ఆట్లు హాజరగుటకు తెప్పినయెడల, ప్రతివాదుల పరోక్షమునందు విచారణజరిపి తీర్పు నింపబడునని యిందుమూలకముగ తెలియ చేయబడినది.

—కె. వి. సుబ్బారావు-డిప్యూటీరిజిస్ట్రారు.

నెల్లూరు డి॥ ముం॥ కోర్టులో

O. S. 358 of 51. E. P. 288 of 55.

నిట్టమూరు రామిరెడ్డి —వాది.

(1) యేలూరు సుందర రామిరెడ్డి, పగయిరాలు } —ప్రతివాదులు.

నోటీసు:.యీక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా 1 లగాయితు 3 ప్రతివాదుల కొ॥ స్థిరాస్తిని తే 9-4-56 న్ది నెల్లూరు జిల్లా కోర్టువద్ద యీలం చేయబడును.

షెడ్యూలు

(1) నెల్లూరు డి॥ ఆత్మకూరు సబ్ డి॥ లో చేరిన ఆత్మకూరు కొ॥ నువ్వూరుపాడు గ్రామ పొలంలో సెం. 45 రు. పట్టాదాఖలా కోరు సెట్ట సర్వే సెం. 173 రు (1) వెటకు. యి1-1 సెంటు కిస్తు రు. 1-4-0 లు గల పొలంలో 1. లగాయ్తు 3. ప్రతివాదులకు కూడ్కు ఆనుభవ వంగల యి. 0-42 సెంట్లకు హద్దులు. [తూ] గ్రామనత్తం, [ద] దొడ్ల వెంకటనరసారెడ్డి భూమి, [ప] యేలూరు వెంకటరెడ్డి భూమి, [వు] దొడ్ల వెంకటనరసారెడ్డి భూమి. యీ హద్దులలోని మెట్టభూమి యి. 0-42 సెంట్లు కిస్తు రు. 0-8-0 పర్కారుపాట రు. 1000/-

(2) డిటో గ్రామంలో సెం. 60 రు పట్టా దాఖలా కోరుమాగాణి పర్వి సెం. 146 (1)ప సెటరు యి. 1-77 సెంట్లు రు. 12-10-0 ల కిస్తుగల పొలంలో 1. లగాయ్తు 3. ప్రతివాదులకు హక్కు అనుభవముగల యి. 0-70 సెంట్లకు హద్దులు. [తూ]గోకం వేమయ్యభూమి,[ద] దొడ్ల వెంకటనరసారెడ్డి భూమి, [ప] మిరియం వెంకటలక్ష్మమ్మభూమి, [వు] యేలూరు వెంకటరెడ్డిభూమి. యీ హద్దులలోని కోరుమాగాణి యి. 0-70 సెంట్లు కిస్తు రు. 5-0-0, సర్కారు పాట రు. 1500/-

—పి. సుబ్బారాలు - వాదివకీలు.

శ్రీ గోపాలరెడ్డిగారి సంచారం

[3వ పేజీ కొరవ]

మైకా సుపరింటెండెంటు శ్రీ రాఘవరావుగారు యీ ఆటలపోటీల కార్యక్రమ నిర్వహణకు విరాళమొసగి ప్రోత్సహించిన దాతలకు ధన్యవాదము లర్పించారు.

బహుమతులు పొందినవారిలో సినిమ్యాక్టరీసు ఉద్యోగులు, పారితోషికాలు కందుకూరు డివిజన్ రెవిన్యూ శాఖోద్యోగులు ముఖ్యులు.

వీరిమ్మట మంత్రిగారు మాట్లాడుతూ, "ఉల్లాసంగా వైభవంగా రెవిన్యూ శాఖోద్యోగుల ఆటలపోటీలు జరిగినందుకు నుదాపహంగా వున్నది. పంది ములలో పాల్గొన్నవారు హోన్స్మెన్ స్పిరిట్‌తో పాల్గొన్నందుకు పరోక్షం. ఈ నాడు బహుమతులతో పొందినవారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఆటల పోటీలలో ద్వేషభావం, మత్సరభావం లేకుండా వుండాలనికోరుతున్నాను. రెవెన్యూశాఖ తదితరశాఖల కంటే ప్రధానమైంది. వారు ఆటలపోటీలు జరపడం సముచితంగా వుంది. వారికి విరామం అవసరం. ఈ చిరకాలంగా బహుమతులతోగని పొందిన వారిని అభినందిస్తున్నాను. రెవెన్యూశాఖ తదితరశాఖల కంటే ప్రధానమైంది. వారు ఆటలపోటీలు జరపడం సముచితంగా వుంది. వారికి విరామం అవసరం. ఈ చిరకాలంగా బహుమతులతోగని పొందిన వారిని అభినందిస్తున్నాను. ఉద్యోగులు పొంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం మంచిదికాదు. ప్రభుత్వోద్యోగులు ఆప్పుడప్పుడూ శలవులనిచ్చి వెళ్లడం, తిరిగి కార్యం చాందడం అవసరం. సకాలంలో అందరూ శెలవులను పద్ధతియిలో గం జేసుకోవాలి. తుదిమయంలో ఆంగ్లేయోద్యోగులను మాచి వారి ఆలవాట్లను నేర్చుకోవాలి. మనందరం ప్రజలదయ్యితిని, వారికి భాధ్యులంగా వున్నాము. కాబట్టి భయం, అభిపక్షపాతం లేకుండా పనిచేయాలని ఉద్యోగులకుబోధించారు.

ఈనాడు పొట్టిశ్రీరాములు జన్మదినోత్సవ సందర్భంలో యీ ఆటలు పోటీలుజరగడం సముచితంగా వుందనికెప్పి ఇతరశాఖల వారు కూడా యిలాంటి ఆటలపోటీలు నిర్వహించాలని కోరాను. ఆంధ్రజట్టు, తెలంగాణా జట్టులని పోటీలు పెట్టుకొని క్రీడల అభివృద్ధి చేయ వలసివుందని చెప్పారు.

కలెక్టరాఫీసు, కందుకూరు డివిజన్ వారే ఎక్కువ బహుమతులు పొందడం జరిగిందని, ఇతర డివిజన్లవారు, కావలి, గూడూరు, డివిజన్లవారుకూడా పోటీలలో పాల్గొనాలని, వచ్చేసంవత్సరం యీ ఆటల పోటీలు యింకా వుత్సాహవంతంగా జరగాలని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు కోరారు.

జిల్లా ప్లానింగ్ అధికారు శ్రీ కృష్ణమాచారి గారు వందన సమర్పణం చేశారు.

* * *

ట్రెయినింగు కాలేజీ ప్రథమ వార్షికోత్సవం

గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీ ప్రథమ వార్షికోత్సవం, యీ నెల 17 తేది సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారధ్యక్షతన విజయవంతంగా జరిగింది.

మొదట కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వెంకట వాధ్యారిగారు ముఖ్యమంత్రి గోపాలరెడ్డి గారికి స్వాగతంచెప్పి, నెల్లూరు ట్రెయినింగ్ కాలేజీకి వారిశ్రద్ధాసక్తులు, ప్రేమాభిమానాలు లభించగలవని ఆశిస్తున్నానునిరి. విద్యాపంద్ధతి విద్యార్థాయి పతనమైపోతున్నందుకు విచారం ప్రకటిస్తూ, యీ కాలేజీలో బోధనా స్థాయిని పెంపొందించుటకు కృషిచేస్తామని హామీయిచ్చారు. పిమ్మట శ్రీ వెంకటనాధాచారిగారు వివేదికలు సమర్పిస్తూ, ప్రారంభించినండి నేటివరకు యీ వీడాదిలో జరిగిన కాలేజీ అభివృద్ధిని వారి అవసరాలను గురించి సమగ్రంగా వివరించారు.

తర్వాత శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, బాలభారతి తీర్చదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. పతనమైపోతున్న విద్యాప్రమాణాలనిగురించి విచారం ప్రకటించారు. ఉపాధ్యాయుల ప్రమాణాలలో, విద్యా ప్రమాణాలనిగురించిగాక తమతీతాల విషయమే ముఖ్యంగా వర్తిస్తుంటారనీ, అధికంచిది కాదనీ, తీతాలవిషయం సందర్భంగాదెచ్చి పరిష్కారం ప్రస్తావించవద్దనిచెప్పారు. ఉపాధ్యాయుల కష్టనిష్టూరాలు ప్రభుత్వానికి చెప్పుకోలేదనీ, ప్రభుత్వానికున్న ఆర్థికచిక్కులవల్ల తీతాలను పెంచడం భాగ్యం కాదనిచెప్పారు. ఒక్క 40 గ్రామాలలోతప్ప జిల్లాఅంతటా ప్రాథమిక పాఠశాలలు వెలశాల్సబడినవనీ, దాదాపు నూటికి 45 మంది విద్యార్థినులు పాఠశాలలకు వెళ్ళుచున్నారని చెప్పారు. వెకండరీ విద్యగూడా బాగా అభివృద్ధిఅయిందనీ, విరిభవిష్యత్తునుగురించిఆందోళన పడుతున్నామనగా, వర్షాలో కొందరు సవ్యంగా, పీర విప్లవాన్నయినా సాధిస్తారని ముఖ్యమంత్రి వ్యంగ్యాత్మకంగా అన్నారు. వెంటనేసభలోని వారందరూ గొల్లునవ్వారు.

హైయర్ గ్రేడ్ ట్రెయినింగ్ ఒక్కొండ ప్రాంతాలలోతప్ప అన్నిచోట్లా రెండేండ్ల లోగా రద్దు చేయబడగలదని చెల్లడించారు. ఈవీడాది బ్యాచిలనుండి ఇంటర్మీడియట్ పరీక్షలలో వుత్తీర్ణులైనవారికి, స్కూల్ ఫైనల్ పరీక్షలో మంచిమార్కులుపొందినవారికి ఒక సంవత్సరపు ట్రెయినింగ్‌కోర్సు ప్రారంభిస్తామనీ, మూడుకోట్ల యిలాంటి ట్రెయినింగ్ ప్రవేశపెడతామని, అది విజయవంతంకాగల దనిఆశిస్తున్నామనిరి.

తెలుగు, హిందీ, సంస్కృతపండితుల ఆస్థానాలను బి. ఇడి. గ్రేడుకు పెంచుటకు ప్రయత్నాలు జరుగబడుతున్నవని చెల్లడించారు శ్రీ గోపాలరెడ్డిగారు.

ఉపాధ్యాయులు ధరించే దుస్తులనుగురించి విచారం ప్రకటిస్తూ, వారి దుస్తులుధరించే పద్ధతి విద్యార్థుల గౌరవాన్ని పొందుటలేదనీ, ప్రభుత్వం నిర్ణయించిన దుస్తులపద్ధతిని అందరు అనుసరించాలని విజ్ఞప్తిచేశారు.

ట్రెయినింగుకాలేజీ విద్యార్థులకు తెన కుభాకాంక్షలందజేస్తూ, నెల్లూరు ట్రెయినింగ్ కాలేజీ సర్వాంగ్రవాయాలపై అభివృద్ధి పొందగలదనీ, చక్కని ఫలితాలను తెయూరు చేయగలదనీ ఆశిస్తున్నానని చెప్పి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తన అధ్యక్షోపన్యాసాన్ని ముగించారు.

శ్రీ కె. యస్. లక్ష్మణరావుగారు వందన సమర్పణంచేశారు.

తర్వాత, బాలబాలికల వివిధనృత్యములు, కాలేజీ విద్యార్థుల పాంస్కృతిక కార్యక్రమం, సభ్యులను ఆనందాద్ధిసోలలాడించినవి. —— —మా. వి.

పంచాంగం

గృహనిర్మాణ సర్వకార్యములకు

ముహూర్తములు

మార్చి 28, 29 తేదీలం నిర్దుష్టమైన గృహనిర్మాణ వైవాహికాది శుభముహూర్తములు.

అట్టసంది

ఏప్రిల్ 4 వెందలం 17 తేదివరకు సంవత్సర సంధి. శుభకార్యములు చేయరాదు.

మార్చి తిథులు

24	గు	త్రయోదశి	రా. 8.47	Nil
25	శు	చతుర్దశి	రా. 7.15	,,
26	సోమ	పూర్ణిమ	సా. 6.10	,,
27	మంగళ	కృష్ణపాడ్యమి	సా. 5.35	,,
28	బుధ	విదియ	సా. 5.30	,,
29	గురు	తదియ	సా. 5.51	,,
30	శుక్ర	చవితి	సా. 6.14	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

శ్రీశ్రీవారెడ్డి పద్యాలుస్లూ

స్పెషల్ డి. ఇ. ఓ

స్పెషలు డి. ఇ. ఓ వచ్చి చేరాడు నెల్లూరు
అరవేని వయసు, అమిత స్పీడు
ఎన్ని గ్రాంటులిచ్చి హేరిపాతేస్తాడో
చెప్పలేము, మనకు చెడ్డకీడు.

గ్రౌండు బిళ్ళ

చక్కమాటు పెరతి పడ్డంకి పోనిండి,
తుపాకు వాయిదేముకోండి,
మాకుచెప్పి పిదప బ్యతకొంటేపోస్తి,
మంచి చిట్కాయిందు మంత్రిపాస్త్ర.

దాలిరెడ్డి

వచ్చినోళ్లు తాము, పైతాములోతారు,
పా పిహబుల్లాగా? వారి సంగతేను
వాకిట్నెడ్డి వచ్చి ధిగినంతపడియ్యాడు
చూచికాండియాయ్య చోద్యమేంకా.

కస్తూరిదేవి యింటర్మీయిట్ స్కూలు

సెంటుబోపోరి చివరిన్న పిలకాయి
అక్షరాల పంజ్ యందగించె,
ఏ. వి. యమ్మవారి దేవ్కాక, వాకిటి,
పైరుకోతికూడ పరపలేదు.

విశాలాంధ్ర

కన్నెకంటి ప్రభాకరశాస్త్రి

★

ఆంధ్రకిశోరులారా! యిదిగో!
ఆంధ్రుల బంగరువాంఛలా విశాలాంధ్రి లభించె సోదరులు
ఆదరమందగలాచి ఈ విశాలాంధ్రిలు ఒక్కటెల్లిపోరు
ఆంధ్రుల దీవనలులను
అందజేయుము తెల్లపోకురా!

మూడుకోట్ల లాంధ్రిప్రజల ముందువడుప
కృష్ణవేణమ్మ పంగతె కృతులుపాడ
ఆంధ్రిప్రజలానందమయులై ఆడుచుండి
విజయ భేరి మదశె! విశాలాంధ్రి నిగము.

ఆంధ్రి చిరకాల వాంఛ ఆరంధమయ్యె
ఆన్నదమ్ములం ఏకమై ఆవనియందు
సౌఖ్యసంపద పొందుమం చల్లగాను
వృద్ధిపొందుమరింక ప్రభుద్ధులగుమ,
పాట్టి శ్రీరాము వేడు నీ పుణ్య కలవ
మాకు లభియించె విశాలాంధ్రి వేడు
పార్థకంబాయె నీ పుణ్య జన్మమిపుడు
అందుకొనుమయ్య! ఆంధ్రుల వందనములు.

కావలి డి॥ ముం॥ కోర్టులో

స్మాల్ 243/1955. ఇ. పి. 461/1955.

కోరుగంటి సుబ్బరాయుడుకొట్టి —వాది.

(1) చక్కంపూడి అంకపాయుడు (2) ఆచినకోటయ్య ... —ప్రతివాదులు.

ప్రతివాదులకు: సి. పి. సి. 21 ఆ. 64,66 రూల్సు పరికారం నోటీసు: యీ నెంబరున జప్తి అయిన మీ స్థిరాస్తికి మీకు శేలు కోటేషులు మూడుమార్లు పంపినను జారీచేసిన వారంటువద్ద పబ్లికేషన్ ద్వారా తెలంపుటకు 2-4-56 తేదికి వాయిదా వేసివున్నది. యిందునుగురించి మీ ఆక్షేపణలను పవరు తేదిన పగలు 11 Nilకు పై కోర్టుకు హాజరై తెలంపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున యిష్టంపొట్టగా తీర్మానించబడును.

—వారణాసి వెంకటసుబ్రహ్మణ్యం.
వాది ఆడ్వొకేట్.

చిత్రజగత్ : అభిప్రాయం

★ ఏది నిజం? ★

ప్రతిభావారి "ఏదినిజం" చిత్రం చాలా వరకు ప్రతిభావంతంగానే నిర్మించబడింది. పాతకోడలమీద క్రొత్త ధీమ్‌లు(?) నిర్మిస్తూ ప్రేక్షకులకు విసుగెత్తిస్తూవున్న యీరోజుల్లో 'ఏదినిజం' అనే సాంఘికచిత్రం నిర్మించి ప్రతిభావారు ప్రేక్షకుల మన్ననలందుకోగలిగారు.

యితివృత్తము ఏమంత క్రొత్తదిగాక పోయినా దర్శకత్వంలో నూతన పోకడలు పోయి చిత్రాన్ని చురుకుగా నడిపించిన బాలచందర్ అభినందనీయుడు. ఒకపల్లెటూరులో ఒక సామాన్యమానవుని జీవిత గమనము — ధనికుల కుతంత్రముల మూలంగా ఏలాంటిక్లిష్ట సమస్యలు తలెత్తి వికటాట్టహాసము చేస్తాయో యీచిత్రం విప్పిచూపింది. అందమైన పల్లెపట్టుల యవ్వనాన్ని అనుభవించేందుకుగా — కామాంధకారంతో నరరూప రాక్షసులైన గూండాలు కోసంమనుగూడా యీధనిక యువకులు ఎలా పన్నాగాలు పన్నుతారో — ఎలా పగబట్టిన పన్నగాల్లాగా పచ్చనికాపురాలను తమ ఉక్కుపాదాలక్రింద నలిపి నుగ్గు చేస్తారో — యీచిత్రం నవకళ్ళకుగట్టింది. చిత్రంలో సంఘటనలు — సన్నివేశాలు — చాలాస్వాభావికంగాను సమయస్ఫూర్తిగాను, సహజంగాను వున్నాయి. ప్రతి సంఘటన కథాగమనానికి సక్రమముగా అతికి ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నది. యిందుకు దర్శకుడు ప్రశంసనీయుడు. కాని చిత్రం విశ్రాంతి సమయానికే "క్లైమాక్సు" కు వెళ్ళిపోయింది. ఒకవిధంగా చూస్తే "విశ్రాంతి" సమయానికే చిత్రం పూర్తియిందా అనిపిస్తుంది. అయినా చిత్రం చివరవరకూ "క్లైమాక్సు" తెచ్చి చిత్రాన్ని దెబ్బతినకుండా చేశాడు దర్శకుడు. "టైటిల్సు" లో కూడా నూతన పోకడలు పోయాడు. చాలా బాగానూ, సింపుల్‌గానూ వున్నాయి.

సుంకర వ్రాసిన మాటలు చిత్రానికి వన్నె తెచ్చాయి. కొన్ని కొన్ని సన్నివేశాల్లో సంభాషణలు చింతనిప్పులుగా కణకణలాడాయి. పాటలు చెప్పుకోతగ్గంతగాలేవు. బసవరాజు అప్పారావుగారి "గుత్తివంకాయకూరోయ్ బావా" పాట సమయస్ఫూర్తిగా చొప్పించారు. చాలా బాగుంది. చిత్రానికంతా యీ పాటొక్కటే వినదగిందిగా వుంది.

ఫొటోగ్రఫీ బాగుంది. రంగస్థలంపై చూపదగని సన్నివేశాలు (ఖూనీచేయుటం, మనిషి చావటం) కొన్ని యీచిత్రంలో "సిల్‌హవుట్" లో చూపారు. చక్కగావున్నాయి.

జానకి పల్లెటూరిపిల్లగా చక్కగా నటించింది. నాగభూషణం హీరోగా బాగానే నటించాడు. కాని సంభాషణలు కొద్ది మరుకుగాచెప్పినట్లైతే యింకా రాణించేవాడేమో! రమణారెడ్డి హాస్యం ప్రేక్షకులంతా అనుభవించి తీరవలసిందే! చిత్రానికంతా చెప్పుకోతగింది గుమ్మడినటన. యితను చిత్రంలో 'విలన్' "విలన్" అంటే మనలో ఒక పెద్ద అభిప్రాయముంది. విలన్ అనగానే — ఆతనుగడ్డం పెద్దవిచేయాలని - కనుబొమ్మలు ముడిపడాలని - మూతి మూలవంకలు త్రిప్పాలని-అనుకుంటాము. కాని అదంతా విలన్‌కు అవసరమని, ఏటిని దూరంగావుంచి, ఒక బ్రహ్మాండమైన,మహాభయంకరమైనో విలన్‌ను సృష్టించవచ్చని - రుజువుపరిచాడు యీ చిత్రంలో.గుమ్మడి తావిలన్‌గా కనుపించాలనుకున్నప్పుడు చిన్న గానవ్వేవాడు - ఆ నవ్వులో కల్లకపటంవుండదు - భావగర్భితంగా వుంటుంది. ఆ కరాళ దంష్ట్రలోనుండి -కిరకుకోరలు మనలను పీక్కుతినడానికి వచ్చినట్లుగా వుంటుంది. నవ్వుతూ ఆ నోటినుండా వచ్చేమాటలు - నాగుపాముల బుసలుగా వినిపిస్తాయి.ఆ నవ్వులో కుతంత్రము, కక్షతము, క్రౌర్యము, స్వార్థము యింకాఎన్నో ఆరని చిచ్చులాగా రగులుతూవుంటాయి. యిలాంటి 'విలన్' పాత్రను గుమ్మడి సృష్టించి చెప్పుకో దగ్గ విలన్ అనుపించుకోగలిగాడు. యిలాంటి 'విలన్' ను "స్టార్‌మాన్" అనుయింగ్లీషు చిత్రములో చూడగలుగుతాము.

"ఏదినిజం" చిత్రం చూడదగింది. యిలాంటి చిత్రాలమూలంగా పల్లీయుల ఎత్తు పల్లాల జీవితగమనాన్ని సమతలంచేయవచ్చు, సౌఖ్యాన్ని అందజేయవచ్చు. ప్రతిభావారు మున్ముందుగూడా!యిలాంటిచిత్రాలే తయారు చేస్తారని ఆశిస్తాము.

—గ్రిద్దలూరు గోపాలరావు

భాగ్య రేఖ

వాహినీ బేనర్‌క్రింద, పొన్నలూరు సోదరులు నిర్మాతలుగా, శ్రీ బి. యన్. రెడ్డి దర్శకుడుగా నిర్మాణమవుతున్న 'భాగ్యరేఖ'లో రామారావు రేలంగి, రమణారెడ్డి, జమున,జానకి, సి. యస్. ఆర్, సరోజ, సూర్యకాంతం నటిస్తున్నారు. సంగీతాన్ని పెండ్యాల, కెమెరాను బి. యన్ కొండారెడ్డి, డాన్సులు వెంపటి నిర్వహిస్తున్నారు.

చిత్రానికి సంబంధించిన అన్ని పాటల రికార్డింగు పూర్తయింది. షూటింగు ఫిబ్రవరి 16వ తేది తిరుపతిలో ప్రారంభమైంది. వాహినీ స్టూడియోలో నిర్మించబడిన బ్రహ్మాండమైన సెట్‌పై యిప్పుడు పని జరుగుతున్నది.

తెలుగు పిల్లల సాహసం
దేవదాసు
మద్రాసులో ప్రదర్శన

★ మల్హార్ ★

మొన్న శివరాత్రినాడు — నటుడు సుధాకర్ నిర్వహణలో బాల బాలికల నాట్యమండలి స్థాపించబడింది. నిక్కరు తొడుక్కోవడం తెలియని వయస్సులోవున్న బాలబాలికలు వాణీమహల్‌లో నాటకాన్ని వేశారు. అంత చిన్నవాళ్లు తమంతతాముగా ఎంతో శ్రమించి, ఒద్దికలు చేసుకొని ప్రదర్శించిన దేవదాసు నాటకం—చెన్నపట్నంలో చాలామంది పెద్దవాళ్లు ప్రదర్శించే ప్రొఫెషనల్ నాటకాలకంటే బావుందని చెప్పుకోతప్పదు. గ్రీన్ రూములో ఆ బాల బాలికల హడావిడీ, ఉత్సాహమూ మాస్తే కడుపునిండిపోయింది.

దేవదాసుపాత్రని నిర్వహించిన నాగేశ్వరరావు, ఎన్నో ప్రముఖపాత్రల్ని నిర్వహించిన నాగయ్య, దీక్షలాంటి చిత్రాన్ని నిర్మించిన ప్రకాశరావు — ఈ ముగ్గురూ ఆ నాటక ప్రదర్శనానికిని ఆధ్వర్యం వహించడానికి అంగీకరించారు. వీరపట్ల ఇంత భక్తిశ్రద్ధల్ని చూపించిన ఈచిరంజీవుల్ని, ఈప్రవర్థమానుల్ని ఆశీర్వదించడానికి ఈ పెద్దలు రాలేకపోయారు. ముగ్గురికీ పనులువుండిపోయాయి. వీరురానందువల్ల నాటకప్రదర్శనం ఆగిపోలేదు. ఈ పిల్లల ఉత్సాహమూ అంతరించిపోలేదు. కాని ఈ చిరంజీవుల ఆనందాన్ని దర్శించే మహాద్భాగ్యం పెద్దలకి లేకపోయినందుకు విచారిస్తున్నాను. నాకు కలిగినందుకు ఆనందిస్తున్నాను. శ్రీమతి జి. వరలక్ష్మి ఎమోషనల్ ఆర్టిస్ట్ కాబట్టి ఆనందబాష్పాల్ని రాల్చగలిగింది! ఆ ఆనందాన్ని నేను వ్యక్తంచెయ్యలేకనేనే ఆనందాన్ని అయిపోగలిగాను.

చాలాశ్రద్ధగా నాటకాన్ని చూస్తున్న శ్రీమతివరలక్ష్మిని అధ్యక్షస్థానాన్ని అలంకరించవలసిందని—బాలబాలికల నాట్యమండలి తరఫున ఆమెను ఆహ్వానించాను. తలవని తలంపుగా వచ్చిన ఈ ఆహ్వానాన్ని కాదనకుండావచ్చి — "ఇంత చిన్నవయస్సులో ఈ చిరంజీవులు రంగస్థలంమీదకివచ్చి నటించడం చూస్తే ఆనంద ఆవేశాలమధ్య నేను ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాను. ఆ వయస్సులో మనలో చాలామంది గుడ్డలుకట్టుకోనివుండం. యస్. పి. లక్ష్మణస్వామికొడుకు సుధాకర్ ఇందులోహీరో. వీడు చాలా చిత్రాల్లో చక్కగా నటించియున్నాడుకూడా. లక్ష్మణస్వామిలాంటి ఆర్టిస్టు కొడుకయినందుకు సుధాకర్ తండ్రిపేరు నిలబెడుతున్నాడు. శరత్ రచనని చదువుతూ ఆనందిస్తూ ఏడుస్తూ ఉంటాను నేను. శరత్ ఖూనీఅయి ఉంటాడన్న అభిప్రాయంవల్లనే నేను "దేవదాసు" చిత్రాన్ని చూడలేదు. దేవదాసుని చదవడం తప్ప ప్రదర్శనగా చూడడం నాకిదే తొలిసారి. ఈచిరంజీవులు తాము అర్థంచేసుకోలేని పెద్దపెద్ద పాత్రల్ని ఎంతో ఆనందంతో ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు. నేను ఎమోషనల్ ఆర్టిస్టుని. ఈ ఆనందం, ఉత్సాహం.నాలోఅధికం అయి-నా గొంతు గద్గదికమై,నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. వీరందరికీ నా ఆశీస్సులు. ఈ పిల్లలకృషి వర్థమానం కావాలి. అర్థికంగా వీళ్లు చాలాఇరకాట్లు పడ్డారు. నేను 116 రూపాయల్ని ఈ బాల బాలికల నాట్యమండలికి ఇస్తున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు నా అభినందనలు" అంటూ వరలక్ష్మి - సుధాకర్ కి ఒక రజతపతకాన్ని బహూకరించింది. అంతేకాక దేవదాసు నాటకంలో పాల్గొన్న బాలబాలికల్ని పూలమాలాలంకృతుల్ని చేసింది.

"దేవదాసు" లాంటి పాత్రని-బారువా, సైగల్, దిలీప్‌కుమార్, నాగేశ్వరరావు లాంటి ప్రముఖులు నిర్వహించియున్నారు. ఆ పాత్రలో ఉన్న వ్యక్తావ్యక్త ద్వంద్వ భావాన్ని అర్థంచేసుకోగల వయస్సూ,విద్వత్తూ లేని ఒక బాలుడు నటించడానికి పూనుకోవడం విశేషమే. రచన, నిర్వహణ, ప్రధానపాత్ర పోషణ చేసింది ఒకేవ్యక్తి. అతడే సుధాకర్. "దేవదాసు" విషాదాంతమైన ఇతివృత్తం. సాహిత్యంలో ఒక ప్రముఖస్థానం గలది. అలాటి రచనని తెరకెక్కించినందుకు ఈ సందర్భంలో నేను విసోదాసంస్థ సాహసాన్ని అభినందిస్తున్నాను. ఈ చిరంజీవులందరూ ఆనందంతో నాటకం ఆడినందుకు ఎంతో సంతోషం. ఈ బాలబాలికల నాట్యమండలి ప్రవర్ధమానం కావాలి. అందుకు మీ రందరూ ఆర్థికంగా తోడ్పడవల్సిన అవసరము ఉంది." అన్నాను నేను.

ఒక్కమాట. ఈ బాలబాలికల నాట్యమండలివారు బాలల నాటకాల్నే ప్రదర్శించడం ఉత్తమం. ఈ బాలబాలికలు ప్రవర్ధమానులై కళాకారులై తెలుగునాటక కళారంగానికి ఎనలేనికీర్తిని సంపాదించాలి. వీరికి జమీన్‌రైతు ఆశీస్సులు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 315 of 55. O. S 11 of 55.

సముయం కృష్ణయ్యశెట్టి —వాది.
(1) మల్లవరం కృష్ణయ్య
(2) ఆ మందరయ్య } —ప్రతివాదులు.

నోటీసు:. యీక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తా॥ స్థిరాస్తిని 2-4-1956 తేదిన పై కోర్టువద్ద వేలము వేయబడును.

షెడ్యూలు:. నెల్లూరు రి. డి. యిలాకా రాపూరు సబ్ రి. లో చేరిన రాపూరు తా॥ రాపూరు మజరా [illegible] పేటలో ప్రతివాదులకు హక్కుఅనుభవంగల భూములవివరం:-

(1) నెం 287 రు పట్టాదాఖలా సర్వే నెం 490 మెట్టతోట యం 1-93 ట్లలో సమిష్టిన 0-96½ సెంట్లుకు హద్దులు:- [తూ] గవర్న మెంటు పోరంబోకు [ద] పడియాల వెంకటకృష్ణయ్య వగైరాల మెట్టతోట [ప] పడియాల వెంకట కృష్ణయ్య వగైరాల భూమి - బావికిన్ని [ఉ] దువ్వూరు వెంగయ్యతోట. యీ హద్దులలోని యం 0—96½ ట్లు. శిస్తు రూ. 0-8-0 లు. సర్కారుపాట రూ. 200/- లు.

(2) డిటో పట్టా దాఖలా సర్వే నెం 492 రు మెట్టతోట యం 3-64 ట్లలో సమిష్టిన 1-82 సెంట్లు. ఇందులో 1.వప్లాటు యం 0-80 ట్లకు హద్దులు:.[తూ] గవర్న మెంటువారి దింపోడిదిబ్బ [ద] నవాబు పేట మాదిగవాడియున్న, మల్లవరం పెంచలయ్య వగైరాల తోట [ప] (వాది) సముయం కృష్ణయ్య తోట [ఉ] పడియాల వెంకటకృష్ణయ్య తోట. యీ హద్దుల లోని యం 0-80 ట్లు. శిస్తు రు. 0-7-0 లు. సర్కారుపాట రూ. 160/- లు.

(3) 2.వప్లాటు యం 0-50 ట్లకు హద్దులు:. [తూ] మాదిగవాడ [ద] మల్లవరం పెంచలయ్య తోట [ప] మల్లవరం పెంచలయ్యతోట [ఉ] మల్లవరం కృష్ణయ్యతోట. యీహద్దుల లోని యం 0-50 ట్లు. శిస్తు రు. 0-4-0 లు. సర్కారుపాట రూ. 100/- లు.

(4) 3.వప్లాటు యం 0-52 ట్లకు హద్దులు:. [తూ] మల్లవరం పెంచలయ్య తోట [ద] మందవైలు [ప] పుమ్మడిబావి, పుల్లి [ఉ] మల్లవరం పెంచలయ్యతోట. యీహద్దులలోని యం 0—52 ట్లు. శిస్తు రు. 0—5—0 లు. సర్కారుపాట రూ. 105/- లు.

—పి. ముత్యాలరాజు - వాదివకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
S. C. 443 of 51, E. P. 267 of 55.

గొట్టిపాటి సుబ్బరామానాయుడు —వాది.
యినగంటి నాగిరెడ్డి ... —ప్రతివాది.

ప్రతివాది తాలూకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం నిమిత్తం 26-3-56 తేదీ అయివున్నది. కొనదలచుకొన్నవారు కోర్టుకు హాజరై పాటలు పెట్టుకోవలెను.

షెడ్యూలు:. నెల్లూరు డిస్ట్రిక్టు ఆత్మకూరు సబ్ డిస్ట్రిక్టు పెరుమాళ్ళ గ్రామంలో నెం. 1 రు పట్టా కోరుమాగాణి సర్వే నెం. 320 రు, యం 0-85 ట్లు శిస్తు రు. 5-8-0 లు, సర్వే నెం 321 రు యం 2-34 ట్లు శిస్తు రు. 12.7.0 లు మొత్తం: యం 3-19 ట్లులో ప్రతివాదివగైరాలకు హక్కుగల యం. 1-20 ట్లులో సమిష్టిన ప్రతివాదికి హక్కుగల యం. 0-40 ట్లు సర్కారుపాట రు. 400/- లు.

—వాదారి కళ్యాణసుందరం - వాదివకీలు.

స్థాపితము 1920 సంవత్సరము
కుష్ఠు - బొల్లి
సమస్త చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
శోభులు, సలవ, ఊచికము.
రెడ్డి అండ్ కో., ([illegible])
H. O. [illegible]
బ్రాంచి: కాపువీధి - నెల్లూరు

కోర్టుప్రకటన : సవరణ

16-3-56 తేది జమీన్‌రైతు సంచిక 12వ పుటలో అడ్వకేటు పొనకా రామకృష్ణయ్య గారి పేరిట ప్రకటనయందు E. P. 15/55 కు బదులు 13/55 అని చదువుకోవలెను.

—మేనేజరు - జమీన్‌రైతు.

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో
O. P. No. 18 of 1956.

కేసుపాటి పాపానాయుడు —పిటీషనరు.
కేసుపాటి వెంకటసుబ్బమ్మ—రెస్పాండెంటు.

సూళ్లూరుపేట డివిజన్ తడుపూరి మజరా కమ్మపాళెంగ్రామ కాపురస్తుడు కేసుపాటి వెంగళనాయుడు అనువారు 5-2-56 తేదీన చనిపోయినారనిన్నీ అతను వ్రాయించిన వీలునామా ప్రకారం అతనికి రావలసిన బాకీలు పిటీషనరు రాబట్టుకొనుటకుగాను తన పేరటికి వార్సుసర్టిఫికేటు యిప్పించమని కోరి పిటీషనరు యీ కోర్టునందు పిటీషను దాఖలు చేసుకొనివున్నాడు. గనుక యీ విషయమై ఆక్షేపణ గలవారు 20-4-56 తేది పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరై మనవిచేసుకోవలెను. లేనియెడల పిటీషనరు పేర వార్సుసర్టిఫికేటు యివ్వబడును.

—చివుకుల మాలకొండయ్య,
పిటీషనరు అడ్వకేటు.

15 వేలు గుటకాయస్వాహా ?

[1 పేజీ తరువాయి]

రైటు పెట్టినట్టుగా నువానిపై నాపనువుం గాలిక దాని కాలేసుగానేస్తే అన్ని వివరించవలెను. తిప్పుని పరిస్థితులు తెలిపి పెట్టారు. ఒకటి రెండు ఘటనలు మాత్రమే ఉదహరిస్తాను. దాని ఆధారంలో కమ్యూనిస్టుపార్టీ జమాఖర్చుల చరిత్ర ఏవిధంగా నడుస్తున్నదో వూహించుకోండి.

దశలో జిల్లాకమిటీ నిర్ణయించింది. తీర్మానాలు ఒకవిధముగా అన్నిటిల్లో జరిగినట్టే యుండుటలోనూ జరిగాయి. ప్రత్యేకించి యీ సంవత్సరంలో మరికొన్ని దృశ్యాలు కూడా పడిపోయాయి. ఆ వివరాలు అటుంచి, అసలు విషయంలోకి వస్తాను.

పై జమాఖర్చు పట్టీలో నెల్లూరుజిల్లాలో

1955 సం॥ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల జమాఖర్చు.

వ. నెం.	నియోజకవర్గం పేరు	రాష్ట్రకమ్యూనిస్టుకమిటీనుండి జమ	జిల్లా కమిటీనుండి జమ	నియోజకవర్గంలో వసూళ్లు అప్పులు	నియోజకవర్గంలో ఖర్చులు ఎన్నికలు	సెంటరు ఖర్చులు
1.	కనిగిరి	2350–0–0	895–0–0	9112– 1–6	10513– 3–6	1833.14.0
2.	బుచ్చిరెడ్డిపాలెం ద్విసభ్య నియోజకవర్గం	1980–0–0	——	13466–12–0	9430–12–0	6021. 6.0
3.	కందుకూరు కొండపి	2100–0–0	400–0–0	8420– 0–0	10930– 0–0	
4.	గూడూరుద్విసభ్య నియోజకవర్గము	2500–0–0	1250–0–0	5880– 0–0	9630– 0–0	
5.	ఆత్మకూరు	600–0–0	2881–3–0	2650– 0–0	6131– 3–0	
6.	సర్వేపల్లె	1571–15–0	488–0–0	5899– 9–0	7954– 3–0	
7.	నెల్లూరు టౌను	——	——	8157– 0–0	8157– 0–0	
8.	వెంకటగిరి ద్విసభ్య నియోజకవర్గము	500–0–0	445–0–0	3525– 0–0	4070– 0–0	
	మొత్తము	11601–15–0	6359–4–0	57110– 6–0	66816– 5–6	7855. 4.0

పలుచోట్లనుండి ప్రతినిధులు వచ్చి చర్చించి నిర్ణయించిన తర్వాత జిల్లాకమిటీవారు పార్టీమహాసభలో ప్రవేశపెట్టిన జమాఖర్చుల పట్టీకయిది.

నియోజకవర్గాల ఖర్చుల్లో వున్న వ్యత్యాసాల విషయంలో, ఏకసభ్య నియోజకవర్గాల్లో 4 వేల రూపాయలకు మించకుండానూ, ద్విసభ్యనియోజకవర్గాల్లో 7వేల రూ॥ లకు ఎక్కువకుండానూ, ఖర్చులు పెట్టాలని, అర్థికముగా వెనుకబడివున్న నియోజకవర్గాల్లో ప్రాథమిక ఖర్చులకుమాత్రం స్థానికముగా వసూలుచేయ్యాలని, మిగతి మొత్తాలు జిల్లా రాష్ట్రకమిటీలు యివ్వాలని ఎన్నికల ప్రారంభ

కమ్యూనిస్టుపార్టీ పోటీచేసిన నియోజకవర్గాలకు రాష్ట్రకమ్యూనిస్టుకమిటీ రు. 11601–15–0 లు. పంపినట్లు జిల్లాకమిటీ రు. 6359–4–0 లు. యిచ్చినట్లు తెలుపుతుంది. రాష్ట్రకమిటీ వారు పై మొత్తమే కాకుండా జీపులు, మైకులు హారన్సు కం, అలంకారరింగు సెంబుల్సు, రాష్ట్రంనుండి నెల్లూరుజిల్లాలోకి వచ్చి టూరుచేసిపోయిన నాయకుల ఖర్చులు వగైరాలక్రింద మరియొక 11 వేల రూ॥లుకూడా నెల్లూరుజిల్లాకు ఖర్చు పెట్టారు. అంతేకాకుండా రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ పుచ్చలపల్లె సుందరయ్యగారు నెల్లూరుజిల్లాలో ముగ్గురు సానుభూతిపరులవద్ద 25 వేల రూ॥లు ఎన్నికల నిధిక్రింద విరాళము చేయించి, అందులో అప్పుడేయిచ్చిన 3 వేలుమాత్రం రాష్ట్రకమిటీకి తీసుకపోయి, మిగతి 22 వేల రూ॥లు జిల్లా పార్టీ నాయకులైన శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, యల్లమందారెడ్డి గార్లకు అప్పగించి పొయ్యారు.

యీ మొత్తములోనే, జిల్లాకమిటీ వివిధ నియోజకవర్గాలకు యిచ్చిన 6 వేల చిల్లర అనునది గమనించవలసివున్నది. పోగా మిగతి 15 వేల రూపాయలూచిల్లర ఏమైనదో ఎవ్వరికీ తెలియదు. విరాళాలుయిచ్చిన పెద్దలు – తమవద్దఅంతా, బస్వారెడ్డి శంకరయ్య వగైరాలు తీసుకవెళ్ళినట్లు చెప్పినారు. రాష్ట్రకమిటీవారు నెల్లూరుజిల్లా కమిటీకిపంపిన జమాఖర్చు నివేదికలోకూడా రాష్ట్రపార్టీ ఆఫీసునుండి నగదురూపములో నెల్లూరు జిల్లాకు రు 11601–15–0 లు, మైకులు, జీపులు వగైరాలద్వారా ఖర్చుపెట్టింది మరియొక 11 వేల రూపాయలు, నెల్లూరుజిల్లాలోనే సుందరయ్యగారిద్వారా వసూలుచేసి యిచ్చింది 22 వేల రూ. మొత్తము రు 44601–15–0లు నెల్లూరుజిల్లాకు యిచ్చినాము అని స్పష్టంగా తెలియజేసినారు.

1955 సం॥ జూలై నెలలో అనుకొంటా, శ్రీ పుచ్చలపల్లె సుందరయ్యగారు నెల్లూరు

జిల్లా కమ్యూనిస్టుకమిటీ సెక్రటేరియట్ సమావేశానికి హాజరై రాష్ట్రకమిటీ, నెల్లూరు జిల్లాకు రు 44 వేలు యిచ్చింది వాస్తవమని, విరాళము చేసినపెద్దలుకూడా పూర్తిగా యిచ్చామంటున్నారని నిక్కచ్చిగా చెప్పారు. జిల్లానాయకులు ఏమీ తేల్చనందున సుందరయ్య విసిగిపోయి "రాష్ట్రకమిటీయిచ్చింది మీ యిష్టమొచ్చినట్లు అనుకోండి" అంటూ, రాష్ట్రకమిటీకి పంపవలసిన జమాఖర్చుల నివేదిక పంపివేయుట జరిగింది.

సుందరయ్యగారు పార్టీలోవున్నారు. పార్టీనిర్మాణానికి కట్టుబడి జరిగినదంతా చెప్పకపోవచ్చు. కాని పార్టీజమాఖర్చుల్లోనే యిందుకు గోల్‌మాలు జరిగిందిమాత్రం యథార్థము. యీ విషయాన్ని సుందరయ్యగారుకూడా గమనించే జిల్లాపార్టీ నాయకుల మందలించారు కూడాను.

పోనీ, యీ రు 15 వేలు సెంటరుకేక్కడా ఖర్చులోకి చేరిపోయిందనుకొందాము. పై ఎన్నికల జమాఖర్చుల్లోనే బస్వారెడ్డి శంకరయ్య, యల్లమందారెడ్డి గారిలద్వారా రు 7855–4–0 లు. సెంటరుకు అవగా, జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు ఖర్చుఅయినట్లు చూపియుంది. ఏమిటి యీ ఖర్చు? ఏ ఒక్క నియోజకవర్గానికికూడా జిల్లా ఆఫీసు ఖర్చుతో, కరపత్రాలు, పోస్టర్లు, బింబాలు, మరేంకూడా పంపలేదు. జిల్లాఆఫీసునుండి కార్యక్రమ సమన్వయమూ లేదు. జిల్లాపార్టీ ఆఫీసు, సెంటరు ఆఫీసుగానే పనిచేయలేదు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు అప్పుడప్పుడూ కలుసుకోవడం, తిరిగివెళ్ళి ఎవరెవరిబాధ్యతలు వారివారి నియోజకవర్గాలు, చూసుకొనుట తప్ప జిల్లా ఆఫీసునుండి ఏపనీ జరుగలేదు. జిల్లా ఆఫీసులోవున్న ఆఫీసు కార్యదర్శి శేరాముకోటయ్య మరెవరైనా ఏనియోజకవర్గానికైనా కాలో, మైలో మరేదైనా తీసిపంపినా వారినుండే ముజరాతీసుకోవడమో, జిల్లాకమిటీ ఆయానియోజకవర్గాలకు యిచ్చినట్లు వున్న మొత్తాల్లో కలుపడమో జరిగింది. జిల్లాపార్టీ ఆఫీసు ఖర్చులు, మామూలు జమాఖర్చుల్లో వున్నవి.

అందువలన శ్రీ శంకరయ్య యల్లమందారెడ్డిగారలు, సెంటరుకు ఖర్చుపెట్టామనిచెప్పే యీ 7 వేల రూ.లు జిల్లాపార్టీ ఆఫీసునుండి ఖర్చులేదు. యీ మొత్తములుకూడా వారి నియోజకవర్గాల్లోనే ఖర్చైవున్నా అయివుండాలి, జనానికవ్వరికీ తెలియని కాతాలోనైనా చేరివుండాలి.

జిల్లా సెక్రటేరియట్ సభ్యులు, తాము వసూలుచేయువిరాళాలు, తమద్వారావచ్చే మొత్తాలు తమ చేతిపై అయ్యే ఖర్చులు, ఏ నెలకానెల, పార్టీకి జమాఖర్చులు యివ్వడం మామూలు. బస్వారెడ్డి శంకరయ్యగారు, 1955సం. ఏప్రెల్ నెలలో తమవద్దకొచ్చిన 13 వందల రూ/-ల పార్టీ డబ్బును, ఖర్చులు చూపి, జిల్లాపార్టీకి యిచ్చారు. ఆపట్టిక ఎవ్వరు చూచినా, లేని ఖర్చులు వ్రాసారని వెంటనే అనుమానిస్తారు. అకౌంటుఫారం, ఆఫీసుకు చేర్చినతరువాత, శంకరయ్యగారు ఆలోచించుకొని, ఆయన యిచ్చిన ఆ జమాఖర్చుల షీటు, ఎవ్వరికీ తెలియకుండా, ఫైలునుండి తప్పించుకపోయి, మరల ఏవో సర్దుబాట్లుచేసి, ఫైలులో తెచ్చి పెట్టారు. యివన్నీ చూచిన రాము కోటయ్య సెక్రటేరియట్ సమావేశంలో ప్రస్తావించడం, దానిపై పెద్ద రగడజరగడం సంభవించింది.

(సశేషం)

★ సోమశిల విషయంలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ ద్రోహాన్నిగూర్చి వచ్చే వారం చదవండి.



జవాహిమల్ గణేశమల్ & కంపెనీ
నగల వ్యాపారం — నెల్లూరు

డాక్టర్ పెంచల్స్
చర్మరంజన్
(రిజిస్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్‌డిపో నెల్లూరు

వృత్తివిద్య-గ్రామపరిశ్రమలు (16 చార్టులసెట్)

నూతనముగ వెలువడినవి – ఇందులోని పటములు పిల్లలకు అత్యంత ఉపయోగకరమైనవని విద్యాసంస్థలవారిచే కొనియాడబడినవి

(1) వ్యవసాయము (5) కంచరము (9) కొబ్బరి-తాటిపరిశ్రమ (13) సబ్బుపరిశ్రమ
(2) నూలుపరిశ్రమ (6) దర్జీపని (10) వెదురుబుట్టలల్లుట (14) అట్టపని, బైండింగు
(3) వడ్రంగము (7) కుట్టుపని (11) సాగ వారత్రాళ్లు పేనుట (15) కాగితపుపరిశ్రమ
(4) కమ్మరము (8) కోళ్లపెంపకం (12) చర్మపరిశ్రమ (16) తేనెపరిశ్రమ

20,×30" సైజు పటములు ధర 16 గల సెట్టు రూ. 3—0—0 లు.

వేంకట్రావు అండ్ కో., - ట్రంకురోడ్డు - నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారణడిపో

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, కుదరివాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కు గల ఔషధము మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు – యింతకుమించినది ప్రపంచంలో లేదు.

ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేద కేసరి" – "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య, పి.వి.నాగేశ్వరశిష్ట (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పెక్కుచిత్రాల్లో ఒకే నటుని దురాక్రమణ తగ్గాలంటే ★ ★ ★

నిర్మాతే మారాలె!

మల్లార్

ఒకేసారి పెక్కుచిత్రాల్లో నటించవలసి రావడానికిగల కారణాల్ని ముగ్గురుహీరోలు, ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. అందులో యిద్దరు తెలుగు హీరోలు ఒకరు తమిళహీరో—నాగేశ్వరరావు, రామారావు, గణేషన్. మొట్టమొదట నాగేశ్వరరావు చెప్పిన కారణాలు విందాం.

నాగేశ్వరరావు చెప్పినమాటల్ని బట్టిచూస్తే- పెక్కుచిత్రాల్లో నటించాల్సిన అవసరాన్ని నిర్మాతే కలిగిస్తున్నట్టు అర్థం అవుతోంది.

1. "తమ చిత్రాలలో నటించవలసిందని కొంతమంది నిర్మాతలు నటుని లేక నటిని బ్రతిమాలి, ఒత్తిడిపెట్టి లేదా వారికి ఇష్టులయిన వారిచే చెప్పించినపుడు కళాకారులేమి చేయగలరు?"

2. "స్టార్‌వేల్యూ లేని కారణాన తమ చిత్రాలు దెబ్బతినే అవకాశం లేకుండా నిర్మాతలందరూ వారినే బుక్ చేసుకోడానికి యత్నిస్తారు. దీనివలన నటీనటులు కొన్ని చిత్రాలకు కంట్రాక్టుపై సంతకం చెయ్యడం అనివార్యమవుతున్నది."

ఇంతేకాదు. నాగేశ్వరరావు మరో కారణంకూడా చెప్తున్నాడు. ఫిలిం పరిశ్రమ పరిస్థితులే— ఎక్కువ కాంట్రాక్టులమీద ఆర్టిస్టులచే సంతకం పెట్టిస్తోంది అంటున్నాడు.

"ఫిలిం పరిశ్రమలో ఇప్పుడున్నట్టుగా ఒక దారీ తెన్నూ, క్రమం కట్టుబాటులేని పరిస్థితి కొనసాగినంతకాలం నటీనటులు ఒకే సమయంలో పెక్కు కంట్రాక్టులకు సిద్ధపడక తప్పదు."

నాగేశ్వరరావుకి "ఒకేసమయంలో ఎని మిది లేక పదిచిత్రాలలో నటించడం సరదా" కాదు. అది ఆరోగ్యాన్ని పాడు చేస్తుందనీ, నటీనటులపట్ల ప్రజలలో అభిమానాన్నికూడా తగ్గిస్తుందనీ, ప్రతిభావంతంగా నటించే అవకాశంకూడా ఉండదని - నాగేశ్వరరావుకి బాగా తెలుసు. అయినా పైచెప్పిన మూడుకారణాలవల్లా తప్పనిపరిస్థితి ఆర్టిస్టుకి వస్తోందంటున్నాడు.

చిత్రనిర్మాణంలో ఒక క్రమవిధానాన్ని ఏర్పాటు చేసుకొని చిత్రాలను త్వరితంగా, అంటే మూడు నాలుగు నెలల్లో, పూర్తి చేస్తూంటే — తాను ఒకేసమయంలో అయిదు చిత్రాలకుమించి నటించనని నాగేశ్వరరావు చెప్తున్నాడు.

నాగేశ్వరరావు మాటల్లో ఎంతో సబబు కనిపిస్తోంది. ఫిలిం నిర్మాణాన్ని క్రమబద్ధం చెయ్యడానికీ, సంవత్సరాలుగా చిత్రనిర్మాణం సాగకుండా సగటున చిత్రం 50 కాల్‌షీట్లలో మూడు నాలుగు మాసాల్లో అయిపోవడానికి తగిన పథకాలు వేసుకోడానికీ, — నిర్మాతలు చిక్ ఆర్టిస్టుని ఒత్తిడి చెయ్యకుండా స్టార్ వాల్యూకాక ఇతివృత్తానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి వ్యవహరించడానికీ ప్రయత్నాలు చెయ్యాల్సిఉంది.

ఇలా చెయ్యడం అవసరంకూడా.

ప్రస్తుతం 23 చిత్రాల్లో నాయక పాత్రల్ని నిర్వహిస్తున్న యన్. టి. రామారావు చెప్పిన కారణాలు ఎలావున్నాయో మీరే పరిశీలించండి.

1. "ఇన్ని చిత్రాలలో కష్టపడి నటించడం నాకు సంతోషంకాదు. కాని అది అవసరమౌతున్నది. నిర్మాతల దృష్టిలో నా ప్రాధాన్యం తగ్గిపోయిన తర్వాత కూడా నా కుటుంబం సుఖంగా జీవించేటట్లుచూడవలసిఉంది. కనుకనే ఇన్నికంట్రాక్టులంగీకరించవలసి వస్తున్నది."

2. "ఇప్పుడు నేను ఒకసవాల్ చేస్తున్నాను. ఎవరైనా నిర్మాత 20 ఏళ్లపాటు నా కుటుంబాన్ని పోషించు కొనడానికి వీలిచ్చే మంచిరాబడిని ఇవ్వడానికి అంగీకరిస్తే సంవత్సరానికి లేదా రెండేసి సంవత్సరాలకు ఒక్కొక్క చిత్రం నిర్మించినా నేను వాటిలో నటించడానికి అంగీకరిస్తాను.

3. "భవిష్యత్తునురించి ఏమీ హామీలేని ఈపరిశ్రమలో నా భావికోసం నాకుటుంబ భావి కోసం ఏదో ఏర్పాటు చేసుకోవాలన్న ఆదుర్దాయే నేను ఇన్నిచిత్రాలలో నటించడానికి కారణం.—"

అని చెప్తున్నాడు యన్. టి. రామారావు. గ్రాడ్యుయేటు అయిన రామారావు చెప్పిన కారణాలు ఎలా ఉన్నాయో గమనించండి. ఏ యూనివర్సిటీనుంచీ నాగేశ్వరరావు రాలేదు. కాలేజీ విద్యాభ్యాసము అతనికి లేదు. అయినా అతను చెప్పినతీరే వేరుగా ఉంది. రామారావు చెప్పిన మూడు అభిప్రాయాలలోను ఒక్కమాటే, ఒక్క అభిప్రాయమే, ఒక్క విషయమే కనుపిస్తోంది. అది అతనూ, అతని కుటుంబమూను.

ముందరిరోజుల్లో తనమీద మోజు వచ్చిపోతుందేమోనన్న చింత 'ఆర్టిస్టు'కి అనవసరం. వయస్సుమారినా ఆర్టిస్టు ఆర్టిస్టుగా జీవించగలడు. ఉదాహరణకి నాగయ్య, సి. యస్. ఆర్. వందలైనవాళ్లు. ఒక్కమాటలో చెప్పాలంటే రామారావుచేస్తున్న సవాల్‌లో అర్థం కనిపించడంలేదు.

* * *

తమిళచిత్రాల్లో ఎన్నో కంట్రాక్టులున్న జెమినీ గణేషన్‌కూడా కొన్ని కారణాలను చెప్పాడు.

1. "ఒకేసారి పెక్కుచిత్రాల్లో నటించడంవల్ల ఆరోగ్యం దెబ్బతినడం - ప్రజలఅభిమానంతగ్గడం మాటఎలాఉన్నా కళాకారుల పరిస్థితులనుబట్టి ఒకేసారి పెక్కుచిత్రాల్లో నటించాల్సి వస్తోంది."

2. "కొన్ని సమయాలలో నిర్మాత ఒత్తిడి, కొన్ని కొన్ని సమయాలలో నిర్మాత మంచివేషం ఇస్తానని ప్రలోభ పెట్టడం దీనికి కారణంగా చెప్పవచ్చు."

3. "ఏడాదికి అయిదారు చిత్రాల్లో నటించడంవల్ల తప్పేమీలేదు. అయితే చిత్రనిర్మాణం క్రమమైన పద్ధతిలో సాగినపుడే సది సంభవం."

4. "కళాకారులకు ముఖ్యమైనది వారి భావి. ఇప్పుడు నటీనటులకున్నగిరాకి అయిపోయిన తర్వాత ఉండనుకోవడానికి పూచీ ఏమీలేదుగదా. చిన్న పెద్ద పేరులోఉన్న ఆరేకమంది నేడు కనిపించడంలేదు. అవకాశంఉన్నప్పుడు బాగా సంపాదించుకుంటే గిరాకీ తగ్గిపోయినతర్వాత కళాకారుల కుటుంబాలు బాధపడవక్కరలేదు."

గణేషన్ చెప్పినట్టుగా మనచిత్రనిర్మాణం క్రమమైన పద్ధతిలో సాగాల్సిన అవసరం ఎంతోఉంది. నిర్మాత ఒత్తిడి, మంచివేషం ఇస్తానన్న ఆశ — ఈ రెండుకారణాలు బాగానే ఉన్నాయి. "గిరాకీ తగ్గిపోవడం" గురించిన వాక్యాలు వ్యాపారి మాట్లాడిన ధోరణిలో ఉన్నాయికాని ఆర్టిస్టు మాట్లాడినట్లుగాలేవు. నటన ఒక కళ. అంతేకాని సుత్తవ్యాపారం కాదు. ఆర్టిస్టుకి ఎప్పుడూ విలువలుంటాయి. వ్యాపారికి మాత్రమే "గిరాకీ" ఉంటుంది.

ఈముగ్గురు హీరోల మాటల్నిబట్టి ఆలోచిస్తే — నిర్మాత ఎక్కువగా మారాలి అనిపిస్తోంది. చిత్రనిర్మాణం సక్రమ పద్ధతిలో సమీచీన మార్గంలో నడవాల్సి ఉందనీ తోస్తోంది.

"స్టార్ వేల్యూ" లేందే చిత్రం మార్కెట్ అవదన్నభ్రాంతి నిర్మాతలు వదిలేయాలి. బాక్సాఫీసుకి స్టార్ వేల్యూకంటే ఇతివృత్తం ముఖ్యమన్న ఇంగితజ్ఞానం నిర్మాతకి రావాలి. ఆనాడు పెక్కుచిత్రాల్లో ఒకేనటుని దురాక్రమణ తగ్గిపోవడానికి అవకాశం ఉంటుంది.

డాక్టర్ శివరామకృష్ణయ్య

చక్రపాణి చిత్రంలో పశువుల డాక్టర్‌గా సాక్షాత్కరించిన డాక్టర్ శివరామకృష్ణయ్య నరసూవారి జయరాముడుచిత్రంలో ఫారిన్ రిటర్న్డ్ డాక్టర్‌గా నటిస్తున్నారు. లక్ష్మీ పిక్చర్సువారి చిత్రంలోనూ, భరణీ వారి 'వరుడుకావాలి'లోనూ, పొన్నలూరిబ్రదర్స్ వారి 'భాగ్యరేఖ' లోనూ, శోభనాచలరాజా నిర్మిస్తున్న దాంపత్యంలోనూ, — డాక్టర్ శివరామకృష్ణయ్య నటిస్తున్నారు. మహాలక్ష్మీ వారి "రామదాసు" చిత్రంలో "హుసేన్ షా" పాత్రని నిర్వహిస్తాడనికూడా తెలుస్తోంది.

శాంతకుమారి నాట్యప్రదర్శనం

మొన్న పదవ తేదీనాడు మ్యూజియం థియేటర్‌లో శాంతకుమారి నాట్యప్రదర్శనం జరిగింది. డాన్సుడైరెక్టర్ పి. వి. నరసింహారావు శిక్షణలో తయారైన ఈమె తంజావూరు, కూచిపూడి బాణీలలో సశాస్త్రీయ భరత నాట్య ప్రదర్శననిచ్చి సభాసదుల మన్ననలనందుకొన్నది. అలరిపు, వర్ణం, శబ్దం, తిలానా, జతిస్వరం మొదలైన వివిధ అంశాల కూర్పుని చాలామంది మెచ్చుకున్నారు.

అల్లాఉద్దీన్ - మాయాదీపం

జయశక్తి పిక్చర్సు అనే ఒక కొత్త సంస్థ ఈమధ్య మాంబళంలో వెలిసింది. వీరు తెలుగు తమిళ భాషల్లో అల్లాఉద్దీన్ మాయాదీపం చిత్రాన్ని నిర్మించబోతున్నారు. టి. ఆర్. రఘునాథ్ దీనికి దర్శకుడు. యస్. రాజేశ్వరరావు సంగీతదర్శకుడు. అలీబాబా — నలభై దొంగల జానపదచిత్ర అపూర్వవిజయం వీరికి ఉత్సాహాన్నిచ్చి అల్లాఉద్దీన్ మాయాదీపం చిత్రాన్ని నిర్మింపచేస్తుందనుకుంటాను. ఇది కేవలం కాస్ట్యూమ్ చిత్రమేకాక సంగీత ప్రధానంకూడా అవుతుంది.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	6—8—0
అర్థ సంవత్సరానికి	3—8—0
విడిప్రతి	0—2—0

మంచిజాతుల కోళ్లు

లెగ్‌హారన్సు, వైట్‌లైనార్లు, తెల్లగొంతలు ఆస్ట్రలార్ప్సు (నల్ల గొంతలు), ప్లిమత్ రాక్స్ (చుక్కలగొంతలు), తెల్లగొంతలు మొదలైనవాళ్లు కోరిగ్రుడ్లు, పిల్లలు పెంచకు లభించును.

Ch. హనుమంతరావు,
నవలాకులతోట — నెల్లూరు.

పసిరికలు —
— కామెర్లు

భయపడ పనిలేదు

* * *

డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.




పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగాపనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వాతం మందు రూ. 8—12—0 లు.
బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు & కుమారులు)
నెల్లూరు

శ్రీ వనదేవి మూలికాఫార్మసీ

చీమకుర్తిపోస్టు — ఒంగోలు తా॥
అజీర్ణభైరవి:- పిల్లల పాల రోగములు రూపుమాపి - బరువు, బలమును, పుష్టి-తుష్టి కలుగజేయును
మకాం: ప్రతినెల 1, 2 తేదీలు నెల్లూరు. 5, 6 తేదీలు మద్రాసు.
నాణెమయినవులకు - మరేదియూను గ్యారంటీ

నారసింహ లేహ్యం



బంగారుతో చేరినది. మేహము, నిస్సత్తువ, నిస్సత్తువ, శుక్లనష్టం అతిమూత్రమును హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును.
20 రో॥ వర్స్ రూ. 3—4—0 లు, పోస్టేజి రు. 0—15—0 లు. మా క్యాటలాగుకు వ్రాయండి.
పి. సి. ఏ. అండ్ కో.,

ఈవారంలో ముఖ్యదేశం

[5 వపేజి కొరవ]

వాతం ఆలోచనలలోవున్నది కాబట్టి, ఆ రెండు రాష్ట్రాల పునర్విభజన తీరుతాల విషయం ప్రస్తుతానికి వదిలిపెడ్తున్నానని తెలియజేశారు.

బొంబాయి నగరాన్ని కేంద్రపాలిత రాష్ట్రంగాచేస్తూ విగ్ఞాయించబడింది. అయితే మహారాష్ట్రీయులకు సమ్మతమయ్యే పద్ధతిలో, ఆ నగరాన్ని ప్రత్యేకరాష్ట్రం చేయుటకు తప్ప వేరే ఆక్షేపణలేదని మొరార్జీ అహమ్మదాబాద్ లో తెలియజేశారు. కేంద్ర ప్రాంతంగా కంటే, ప్రత్యేకరాష్ట్రంగా వుండడమే, ఆర్థిక పరిభాష్యా పరంగా మహారాష్ట్రీయులకు లాభకరమేమో!

వివిధరాష్ట్రాల పరిహద్దుల తీరుతాల పరిష్కారానికి పరిహద్దుసంఘాలు నియమించ బడినాయి.

ప్రభుత్వ విధ్యయాలపై అభిప్రాయాలను తెలుపుటకు అవకాశాన్ని అందరూ వుపయోగించుకోగలరని ఆశిస్తాము.

* * *

ఫ్రాన్సుకంటే అస్థిమితం తిరువాన్కూర్ – కొచ్చిన్!

మంత్రివర్గాల అస్థిమితంలో ఫ్రాన్సు దేశపరిధిలముందు సింధురాష్ట్రమే మెరుగని పిస్తుంది – తిరువాన్కూరు కొచ్చిన్ పరిస్థితులను పరికిలిస్తే! పతన మైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోవిందమీనన్ చెప్పినట్లు తిరువాన్కూరులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్షాలనుండికాక, కాంగ్రెస్ సభ్యులనుండే ఎక్కువ అపకారం జరుగుతున్నది. ఆర్నరు కాంగ్రెస్ సభ్యులు సహకారం విరాకరించి వంపుపల్ల గోవిందమీనన్ ప్రభుత్వం పడిపో యింది. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచుటకు కమ్యూనిస్టు నాయకుడు ప్రయత్నించి నిష్ఫలుడయ్యాడు. అధికారాన్ని రుచిచూచిన ప్రజాసోషలిస్టు ఫానుపిళ్ళై మాత్రం ప్రభుత్వం ఏర్పరచుటకు తనపార్టీ ఆమోదాన్ని పొందాడు. మందుపోయిన అర్నరుగారికి, మరొక వలంబు కాంగ్రెస్ పార్టీనుండి నిష్క్రమించాడు. దీనితో 117 మంది సభ్యులున్న శాసనసభలో కాంగ్రెస్ పార్టీబలం 50 కి దిగజారిపోయింది. అంతేకాకుండా తిరుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ఆలోచనలోనుండినా, దానితో అధికాస్థ పోయింది. వామపక్షాలకు చెందిన 39 మంది ఫానుపిళ్ళైను బలపరుస్తున్నారు. వలుగురు కాంగ్రెసువాదులు, ఒక స్వతంత్రుడు పిళ్ళైకు సహకరిస్తున్నారు. 15 మంది తన పార్టీ సభ్యులేవున్నారు. దీనితో ప్రజాసోషలిస్టు పార్టీ సాయకునికి 59 మంది సహకారం లభిస్తున్నది. ఇంకా కొందరుగూడా బలపరుస్తారని ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర పతి పరిపాలన ప్రవేశపెట్టి వుద్దేశ్యంకాని వుందు, ప్రజాసోషలిస్టు పార్టీ ఒక్కటే మంత్రివర్గం ఏర్పాటుచేసే స్థితిలో వుంటుంది.

కాంగ్రెస్ నాయకునిపట్ల, విధానాలపట్ల వున్న వ్యతిరేకతే, పదిమంది సభ్యులు తిరుగుబాటుకు కారణంగావున్నది. అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి మానవన్నాయకే, తమ రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడుటకు కారణమని ఆ సభ్యులు బహిరంగంగా వెలి యిచ్చారు. సహకారిలాంటి అగ్రనాయకులు ప్రవేశించి, యీ విభేదాలను పరిష్కరించకపోతే, తిరువాన్కూర్ కొచ్చిన్‌లో కాంగ్రెస్ వామరూపాలే లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తున్నది.

* * *

పాతవిత్రుని ఆగమనం: అపూర్వ సత్కారం

స్వతంత్ర భారతదేశ ప్రథమగవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బ్యాటన్, ఎనిమిదేళ్ల అనంతరం, ఈవారంలో మనదేశంవచ్చారు. మౌంట్ బాటన్ బ్రిటిష్ రాజకుటుంబాధిపతి మాత్రమే. ఇది దేశఆర్థ సేతలను బట్టిచేసు వ్యావహారాలు మౌంట్ బాటన్ యిత్తు జరిగినవి. విధిజవాంతరం దేశాన్ని ఎటువంటిస్థితి గడ్డు పరిస్థితులను పరిష్కరించుటలో మౌంట్ బాటన్ మనదేశానికి మహోపకారంచేశాడు. ఇందుకూ-బ్రిటిషు దేశాలమధ్య మిత్రత్వం కృత్రిమంగా పెలకొను బడినాడా కారణమయి మౌంట్ బ్యాటన్. ఆటువంటి హేతువు, మిత్రుని అపూర్వంగా సత్కరించుటలో యిండియాప్రభుత్వం వుచితజ్ఞతనే ప్రదర్శించింది.

మనదేశంలోని ఓడరేవులను పందర్శించి వాటి అభివృద్ధికి సూచనలిచ్చుటకు మౌంట్ బ్యాటన్ మనదేశంవచ్చారు. ఎంతో విడివి నల పుప్రతీరంనిల మనదేశానికి ఓడరేవుల అభివృద్ధి, గొప్పదేశ పెనుగుము ప్రాణప్రద మైనవి. బ్రిటిష్‌వారు పోయినతర్వాత, వారి పరిధిలో పనులుగా భారతీయులేవుంటున్నా, మార్గం మాత్రం బ్రిటిష్‌వారిదే. మనమున్న రాకలుగూడా ఎక్కువభాగం బ్రిటిష్‌వారు నుంచి పెట్టినవే. ఇందులోను అత్యంతముఖ్యమైన వది హిందూమహాసముద్రం. దీనిరక్షణాభారం మనదేశభద్రత, అభివృద్ధి ఆధారపడియున్నది. అందువల్ల మనదేశాధికారం ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎక్కువగావున్నది. మౌంట్ బ్యాటన్ రాకవల మనదేశాభివృద్ధికి ఆమూల్యసహాయం జరుగగలదని ఆశిస్తాము.

———

'శ్రమశ్రీ' కనకమ్మ

[4 పేజి కొరవ]

30 ఏండ్లుగా జాతీయోద్యమంలో అవిశ్రాంత సేవా త్యాగములను ప్రశంసించారు. శ్రీ కస్తూరిదేవి విద్యాలయమును స్థాపించిన గత 10 ఏండ్లుగా శ్రీమతి పొణకా కనకమ్మ, ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మ గారలు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారికి తోడ్పడుచూ, పరోక్ష పురోభివృద్ధికి చేస్తున్న సేవలను స్తుతించారు. వారిరువురు దేవుడు సహకరించి మేలుకేయుగాక యనిరి. నూతన భవనములకు ప్రారంభోత్సవం జేయుచలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారిని కోరారు.

పిమ్మట ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నూతన్ భవనములకు ప్రారంభోత్సవం చేస్తూ, యిట్లనిరి:

"పారిశ్రామిక విద్యాలయం స్థాపించి మూడేండ్లయింది. పరిశ్రమలు లేనిచోట, పారిశ్రామికవృద్ధులే ప్రధానంగాగల మన ప్రాంతంలో పారిశ్రామిక విద్యాలయం నెలకొల్పబడి, పారిశ్రామికవిద్య యిక్కడ నిరపబడడం గొప్పవిశేషం.

"దేశంలో కష్టాలు, నుఖంఎట్లా పరిష్కరింపబడాలో వూహించడం కష్టముగావుంది. కానురాను నిరుద్యోగసమస్య తీవ్రతరమౌతున్నది. ఈ సమస్య పరిష్కారంకానిదే దేశానికి సౌభాగ్యం లభించదు. జనాభాలో సగభాగమైన స్త్రీ లలో గల నిరుద్యోగంలో కొద్దోగొప్పయినా యీ సంస్థ పరిష్కరింపగలిగితే సంతోషిస్తాను. దేశంలోని దారిద్ర్యాన్ని పారద్రోలుటకు జరుగుతున్న కోటిసంబంధాలలో యికొకటిగా భావిస్తున్నాను.

"ఘటీం పరిశ్రమలలో కార్మికులకు శిక్షణనిచ్చుటం తమ్మణావసరమని ప్రస్తుతంగావుంది. ఆంధ్రులలో నైపుణ్యం లేకపోలేదు. నైపుణ్యాన్ని పెంపొందించుకోవలే పాట్లలో నిర్లక్ష్యం కష్టం. వస్త్రాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించుటకు యీ విద్యాలయం కొంతవరకు తోడ్పడగలదని ఆశిస్తున్నాను.

"ఇంకా జిల్లాలో ఆసేక చోట్ల ఇటువంటి స్కూళ్లు వీర్పడాలి. నూడూరు, ఉదయగిరి, కందుకూరు తాలూకాలలో యిట్టివొకటిరెండు ప్రదర్శనావసరం. ఈలాంటి స్కూళ్లనుండివిద్యార్థులు కొల్పబడినప్పుడే గ్రామోద్ధరణకిలోద్దిగానైనా తోలగుతుంది. ఈరంగా విద్యాపూర్ణ పంత్రజాలికంగా వున్నట్లున్నది. ఇక్కడ పాఠ్యవిషయ పరిజ్ఞానం లభిస్తుంది. కేవలం ప్రభుత్వంనుండి తగిన సహాయం లభించగలదని ఆశిస్తున్నాను." అని చెప్పిరి.

శ్రీమతి పొణకా కనకమ్మగారిని గురించి ప్రస్తావించి యిట్లనిరి:

"పాపాయంతో చెక్కుచెదరని దీక్షతో పనిచేయడం అభినందనీయమే. కష్టాలలోనే అభివృద్ధి వుంది. గాంధీజీ, వెహ్రూలాల కష్టాలమయ అహ్వానించి ఎమర్జెన్సీ స్వభావంకలవారు. కావునవే వారు గొప్ప పాపాపో పేక కార్యాలను నిర్వహించగలిగారు. ఇట్లాంటిదే శ్రీమతి కనకమ్మగారి జీవితంకూడా. కష్టాలను ఆహ్వానించి ఎమర్జెన్సీ స్వభావం కనకమ్మగారిది.

"దేశంలో మొత్తంమీద కొత్త కిరణాలు యివ్వబడుతున్నాయి. 'పద్మశ్రీ' అనీ, 'శాంతిశ్రీ' అనీ, 'శాలశ్రీ' అని అనేక కొత్తవి యివ్వబడుతున్నవి. అట్లాగే శ్రీమతి కనకమ్మగారినికూడా "కష్టశ్రీ" "శ్రమశ్రీ" అంటే ఏమంటితంగా వుంటుందేమో! 'శ్రమశ్రీ' అవడమేకాగుం టుందని నా అభిప్రాయము.

"కనకమ్మగారి ఆన్వర్యాన అందరి ఆ ర్యాదంతో శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం దివదివాభివృద్ధి నొందుగాక. ఇక్కడ అనేకమంది కిరణాలుంది జీవిత రంగంలోకి ప్రవేశించాలని కోరుకుంటున్నాను. ప్రత్యేక గదుల నిర్మాణానికి పాటుపడిన దాతలకు, కమిటీవారికి, శ్రీమతి కనకమ్మ గారికి నా ధన్యవాదాలు" అనిచెప్పి శ్రీ గోపాలరెడ్డిగారు తన పుపన్యాసమును ముగించారు.

వినోదకార్యక్రమం

తదనంతరం వివిధ స్కూళ్లపిల్లల వినోద కార్యక్రమం ప్రదర్శించబడింది. రెడ్ క్రాస్ వారి వర్కిసెంటర్ బాలబాలికలు చక్కని ప్రదర్శనాన్ని యిచ్చారు. సెంట్ జోసఫ్స్ గరల్స్ హైస్కూల్ బాలిక వ్యాయం చలిపింది. కొందరు బాలికలు వ్యవసాయదారుల జీవనవిధానాన్ని వ్యాఖ్యానం చేశారు. శ్రీ తిక్కవరపు వీరమ్మ హైస్కూల్ హరిజన బాలికలు, శ్రీ గోపాలరెడ్డిగారు తిర్యమాడేసిన వరిపంక్రమని "గాంధాతిఆదేవ" నాటకమును ప్రదర్శించారు. శ్రీకస్తూరిదేవి విద్యాలయ బాలికలు బృంద వృత్య ప్రదర్శనల చేశారు. నెల్లూరు బాల విహార్‌లో విద్యుద్ధ్యపిస్తున్న విక్రమునుంటి విముక్త జాతుల పిల్లలు బుర్రకథ చెప్పారు. ఏ. వి. యం. గరల్స్ హైస్కూల్ బాలికలు వృత్యం సలిపిరి.

తర్వాత శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మగారి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.

——— —వా. వి.

నెల్లూరు సబ్‌జడ్జిగారి కోర్టులో

O. S. No. 222 of 1953. F. P. No. 74 of 1955.

పెద్దిట సుబ్బరామిరెడ్డి	...	...	—వాది.
తూపిలి రామరాఘవరెడ్డి	...	...	ప్రతివాది.

ఇందునల్ల తెలియచేయదమేమనగా:- ఇందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వైకోర్టువారివల్ల నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణంలో 23—4—1956 తేదిన బహిరంగ మయిన వేలము వేయబడును.

ఆస్తివివరము:- నెల్లూరు ర. డి. ఇలాకా కోట పబ్లిరిజిస్టరులోనేవున్న గూడూరు తాలూకా మొలగనూరు గ్రామంలో ప్రతివాదికి హక్కుఅనుభవంగల భూములు:-

సర్వే:	బాపతు:	పూర్తివిస్తీర్ణం:	అనుభవవిస్తీర్ణం:	కైయం:
36/1	మాగ్జి	0—27	0—27	
36/2	,,	0—13	0—13	
36/4	,,	0—81	0—81	
50	,,	1—50	1—50	
43	,,	0—71	0—71	
12-B	,,	0—89	0—10 ట్లపు	

హద్దులు:- [ఉ—ద] నెల్లపరెడ్డి రాఘవరెడ్డిభూములు [ప] తూపిలి సుబ్బరామిరెడ్డి భూములు [వు] తూపిలి రామిరెడ్డిభూములు. -రు. 7000/- లు.

42/1	మాగ్జి	8—14	సమిష్టిన	0—31
34/B	,,	2—26	,,	0—57
163/1	,,	1—79	,,	0—41½
56/A	,,	3—35	,,	1—44
40	,,	1—43	,,	0—71½

కెంట్లను హద్దులు:-[తూ] వాక్కాలి సుబ్బరామయ్యభూమి [ద] నల్లపరెడ్డి రాఘవరెడ్డి భూమి [ప] పాతిరెడ్డి వీరారెడ్డిభూమి [వు] సర్కారుగుంట.

—క. వి. రమణారెడ్డి – వాది అడ్వకేటు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డ్)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, వడేరుమాదవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోన్ నం 71354 ఆ.
బ్రాంచి:- 7, పాలంకాపాతిరోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170 Thipparaluvari St, Nellore